www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 20 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 290 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## 2025-26 తెలంగాణ వార్షిక బడ్జెట్
# @ రూ. 3,04,965 కోట్లు

శాసనసభలో ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క





### తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు
### రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
### మూల వ్యయం రూ.36,504 కోట్లు

**హైదరాబాద్,మార్చి19( వెలుతురు):** 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..

### ఏ రంగానికి ఎంత బడ్జెట్?

రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేడెట్ స్కూల్స్
హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు
ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు
రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు
రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు
సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం
ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు
త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ
గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి
రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం
ఆనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు
రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం
25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ
క్రీడలు రూ.465 కోట్లు
అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు
దేవదాయ శాఖ రూ.190 కోట్లు
హోంశాఖ రూ.10,188 కోట్లు
చేనేత రూ.371 కోట్లు
మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు
పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు
ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు
విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు
వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు
మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు
నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు
రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు
పర్యాటక శాఖ రూ.775 కోట్లు
ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు
బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు
మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు
పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు
పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు
విద్యాశాఖ రూ.23,108 కోట్లు

**మూడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉంది**

**కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది**

2 లో..

### పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్
అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
మహాలక్ష్మి పథకం కింద రూ.5,005 కోట్లు
మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

## క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

- ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్
- వైద్య పరీక్షల కోసం తరలింపు



**ఫ్లోరిడా,మార్చి19( వెలుతురు):** ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద

2 లో..

## సంక్షేమం- అభివృద్ధి సమతూకంగా రాష్ట్ర బడ్జెట్

- రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, మార్చి 19:** సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లలా రాష్ట్ర బడ్జెట్ ఉందని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ ఉంది.

2 లో..

## థ్యాంక్స్... చంద్రబాబు సార్!

- తెలంగాణ చట్టసభ సభ్యులకి టీటీడీ దర్శనాలివ్వడంపై మంత్రి కొండా సురేఖ హర్షం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లుగా ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

2 లో..

## గోండు గోవారిలను ఎస్టీల చేర్చాలని వినతి






**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న గోండు గోవారిలు తెలంగాణ రాష్ట్రంలో ఏ కులంలోనూ చేర్చకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తమను ఎస్టి సామాజిక వర్గంలో చేర్చాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారి ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన గుండు గోవారిల సంఘ ప్రతినిధులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు, తమ కులాన్ని జాబితాలో చేర్చకపోవడంతో తమ పిల్లలు చదువుకోలేకపోతున్నారని ఆయనకు వివరించారు, అనంతరం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సైతం కలిసి వారు వినతిపత్రం ఇచ్చారు, ఈ విషయంపై తాము చర్చించి సరైన న్యాయం చేయకురేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు

## ఓం భూం...బుష్....

- ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్, పెండింగ్ బిల్స్ అన్నీ ఇగ ఎగవేసినట్లేనా?
- అబద్దాల్లో, అంకెల్లో, అప్పుల్లో, దోపిడీలో బీఆర్ఎస్ సర్కార్ ను మించిన కాంగ్రెస్
- మేనిఫెస్టోలోని 10 శాతం హామీలను కూడా అమలు చేయలేని అసమర్థ సర్కారని తేలిపోయింది
- అభయ హస్తం కాదు మహిళల పాలిట శూన్య హస్తమని నిరూపించిన బడ్జెట్
- ఇచ్చిన హామీలను నెలబెట్టుకునే మోదీ సర్కార్ తో గోబెల్స్ ను మించి అబద్దాలు కోరు కాంగ్రెస్ కు పోలికా?
- 6 గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు...
- కేటాయింపులకు, ఆచరణకు పొంతనే లేని బడ్జెట్
- విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారణం..
- 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదు
- వృద్దుల పెన్షన్ పెంపును గాలికొదిలేసిన బడ్జెట్
- విద్యార్థుల భవిష్యత్తును చిదిమే బడ్జెట్ ఇది...
- రైతుకిచ్చిన హామీలన్నీ హుష్ కాకి...
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకంటే మీకు మైనారిటీలే మీకు ముఖ్యమా?
- గోబెల్స్ ను మించిన అబద్దాల కోరులు కాంగ్రెస్ నేతలు....
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయింది. అయిన ప్పటికీ బడ్జెట్ కేటాయిం పులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగిం చుకో వడం సిగ్గు చేటు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటు. ఎందుకంటే ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇది. 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైంది. మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ 6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తోంది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం అప్పుల

2 లో..

## నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం

- గత ప్రభుత్వ హయాంలో దిగజారిన ప్రమాణాలు
- టీచర్ల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం నిషేధం
- నాణ్యమైన విద్యను అందించేలా పక్కాగా చర్యలు
- మండలిలో విద్యావ్యవస్థపై వాడీవేడీ చర్చ
- మంత్రి లోకేశ్, బొత్స మధ్యమాటల యుద్ధం



**అమరావతి,మార్చి19( వెలుతురు):** పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ

2 లో..

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

- నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది
- అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప
- బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్



**హైదరాబాద్,మార్చి19 ( వెలుతురు):** ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది

2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ-సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాంద్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాంద్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భుమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నానా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు- సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు- చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

## సంక్షేమం- అభివృద్ధి సమతూకంగా రాష్ట్ర బడ్జెట్

ఇది సామాన్యుల బడ్జెట్. అన్ని రంగాలకు అన్ని వర్గాలకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. తెలంగాణ 2025-26 రాష్ట్ర బడ్జెట్ అన్నివర్గాల సమున్నతికి అద్దం పట్టేవిధంగా ఉంది. విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక, మహిళా, రైతుల విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రభుత్వం కేటాయించిన నిధులు రానున్న కాలంలో ఉత్తమ ఫలితాలను ఇవ్వనున్నాయి. పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లోప్రభుత్వప్రాధాన్యతాంశాలలో ప్రధానమైన ఆరు గ్యారంటీలకు నిధులు ఇవ్వడం అభినందనీయం. ఇవేగాక వివిధ సందర్భాలలో ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధుల రూపు కల్పించి చేతల ప్రభుత్వమని నిరూపించుకోవడం ప్రశంసనీయం అభివృద్ధి పథకాలను ప్రజా సంక్షేమాన్ని సమతూకంగా పాటిస్తూ దాదాపు 3 లక్షల కోట్లకు పైగా బడ్జెట్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం సఫలమైంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దళిత , బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోగతికి మార్గదర్శనం చేసే ఈ బడ్జెట్‌లను శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టి సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కాంగ్రెస్ నిబద్ధతను ప్రస్ఫుటిస్తుంది. ఈ తెలంగాణ బడ్జెట్ ప్రస్తుత, భవిష్యత్ తరాల ప్రగతికి ఉజ్వల బాట వేస్తుందని అన్నారు.

## థ్యాంక్స్... చంద్రబాబు సార్!

నారా చంద్రబాబు నాయుడుకి తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ థ్యాంక్స్ చెప్పారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నేతల సిఫార్సు లేఖలపై ఆదివారం, సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. బుధవారం, గురువారం ప్రత్యేక ప్రవేశ దర్శనాలు(రూ.300) ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. నిర్దేశిత రోజుల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఒక లేఖ స్వీకరిస్తామని వెల్లడించింది. మార్చి 24 నుంచి అమలు చేయనున్నట్లు టీటీడీ వెల్లడించింది. ఒకరికి ఒక సిఫార్సు లేఖను మాత్రమే 6 మందికి మించకుండా స్వీకరించడం జరుగుతుందని టీటీడీ వెల్లడించింది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా టీటీడీ వెల్లడించింది. టీటీడీ తాజా ఉత్తర్వులపై ఏపీ సీఎం ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్యామలరావు, అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరిలకి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంలో నిత్యం టీటీడీ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపిన తెలంగాణ నుంచి టీటీడీ ఓఎస్డీగా ఉన్న గణేష్ కుమార్ కి మంత్రి అభినందనలు తెలిపారు

## నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం

నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో -టె-క్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు. సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటు-ంది. తెలుగు మీడియంతో పాటు- ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80??? మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటు-లోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి. మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?, ఎందుకు మేము క్షమాపణ చెప్పాలని ప్రశ్నించారు. కొత్త విద్యావిధానాన్ని కాషాయీకరణ చేశారంటూ వైకాపా ఎమ్మెల్సీ రవీంద్రబాబు ఆరోపించారు. సిలబస్‌ను భాజపా కాషాయీకరణ చేసిందన్నారు. హిందూ మతం, హిందూ దేవుళ్లు అంటూ పలు అంశాలు పెట్టారన్నారు. రవీంద్రబాబు ఆరోపణలపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధార ఆరోపణలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాషాయీకరణ ప్రకారం సిలబస్ మార్పు చేశారనడం సరికాదని పేర్కొన్నారు. అనవసర ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. విద్యలోకి రాజకీయాలు, మతాన్ని తీసుకొచ్చి వివాదాస్పదం చేయవద్దు. రాష్ట్రంలో 7-8 వేల స్కూళ్లలో 'వన్ క్లాస్ వన్ టీ-చర్' విధానం తెస్తాం. హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదు. మాతృభాషను ప్రోత్సహించండి.. కాపాడాలని కేంద్రం తెలిపిందని లోకేశ్ చెప్పారు. వైకాపా సభ్యుడి మాటలు తప్పుగా ఉంటే వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని బొత్స సత్యనారాయణ కోరారు. దీన్ని మంత్రి లోకేశ్ స్వాగతించారు. గత ప్రభుత్వంలో ఐబీ రిపోర్టు కోసం రూ.5 కోట్లు- ఖర్చు పెట్టారు.. ఎక్కడ అమలు చేశారో చెప్పాలి. అప్పట్లో టోఫెల్‌కు రూ.60 కోట్లు- ఖర్చు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యా శాఖలో సంస్కరణలు చేపట్టాం. మోడల్ స్కూళ్లు ఏర్పాటు- చేసి విద్యాప్రమాణాలు పెంచుతున్నాం. పాఠశాలల్లో రేటింగ్స్ విధానం అమలు చేస్తాం. 'మన బడి- మన భవిష్యత్తు' కింద మౌలిక వసతులు కల్పిస్తాం' అని లోకేశ్ వివరించారు.

# @ 2025-26 తెలంగాణ వార్షిక బడ్జెట్ రూ. 3,04,965 కోట్లు

### బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించింది: భట్టి

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు.

### పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు,కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

# ఓం భూం...బుష్....

(మొదటి పేజీ తరువాయి..)

వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేది.

అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్ధుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదు.

బడ్జెట్ కేటాయింపులకు, ఆచరణకు అసలు పొంతనే లేదు. గత(2024-25) ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు.

గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు.

నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదు.

కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటు. బాధాకరమైన విషయం ఏందంటే బడ్జెట్ కేటాయింపులను చూస్తే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బిల్స్ సహా మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్స్ అన్నీ ఇగ ఎగవేసినట్లే కన్పిస్తోంది. అట్లాగే బడ్జెట్ కేటాయింపులను చూస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలకంటే మైనారిటీలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమైనట్లుగా తేట తెల్లమైంది.

తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటుంబాలను దారుణంగా వంచించింది.

కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం.

బడ్జెట్ తీరు తెన్నులను విశ్లేషిస్తే కాంగ్రెస పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా గాడి తప్పినట్లు కన్పిస్తోంది. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లుగా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, రాష్ట్రాన్ని దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్టెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నాం.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

# బడ్జెట్ మీద కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

- యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 19:** యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్ ఇది అంటూ మంత్రి కొండా సురేఖ అన్నారు, సీఎం రేవంతన్న, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయమనీ మంత్రి సురేఖ పేర్కొన్నారు, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుందని భావిస్తున్నామని మంత్రి చెప్పారు, ఒక వైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సముతుల్యత చేస్తూ..రాష్ట్ర బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉందని ఆమె అన్నారు, రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని. ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ.మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉందన్నారు, యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రసంసానీయమనీ మంత్రి సురేఖ తెలిపారు,సవాళ్ళపై స్వారీ చేస్తూనే.రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది. అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు మంత్రి సురేఖ అభినందనలను తెలిపారు,

# మాజీ సీఎం నారాయణ స్వామిని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 19:** బుధ వారం నాడు హైదరాబాద్ కు వచ్చిన పాండిచ్చేరి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి ని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర శాసన సభలో రాజకీయ విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల పెంచుతూ బిల్లు ఆమోదం పొందడం తో మంత్రి పొన్నం ప్రభాకర్ ను పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి ఈ సందర్భంగా అభినందించారు, కాగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని మరియు ఇతర రాజకీయ అంశాలను గూర్చి చర్చించినట్లు గా తెలిపారు,

## గీ బడ్జెట్ తో గీత కార్మికుల సంక్షేమం ఎలా చేపడుతారు: కేజీకేఎస్




**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రోజున ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 68 కోట్లు మాత్రమే ప్రకటించారు. వీటితో సంక్షేమం ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాము. ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే రెండు వందల కోట్లు కావాల్సి ఉంది. బడ్జెట్ కేటాయించకుండా వృత్తిదారులందరికీ ఎలా ఇస్తారు. ప్రమాదాలను ఎలా నివారిస్తారు. నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు, యువతి యువకులకు ఉపాధి, రుణాలు, ఎక్స్‌గ్రేషియా తదితర అవసరాలకు టాడి కార్పొరేషన్ కు కనీసం 1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము. గత బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు

# ఎండిన వరితో అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళన

- ఇది కాలం తెచ్చిన కరువు కాదు-కాంగ్రెస్ తెచ్చిన కరువు
- రేవంత్ రెడ్డి పాపం రైతన్నలకు శాపం అంటూ నినాదాలు
- రైతులు ఆత్మహత్య చేసుకుంటే అందాల పోటీలా అంటూ నినాదాలు
- ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్స్

(రాపర్తి భాస్కర్ గౌడ్)



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 19: రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండుతున్నయంటే.ముందుచూపు లేని ఈ సన్నాసి ప్రభుత్వం.మూర?పు ప్రభుత్వమే కారణమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు,లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్న దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే అంటూ మండిపడ్డారు,ఎండల వలన పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యమంత్రి చేతకాని మాటలు చెబుతున్నాడు.దానికి ముమ్మాటికి కారణం రేవంత్ రెడ్డినేని కేటిఆర్ అన్నారు,రేవంత్ రెడ్డి చేతకానితనం తెలివిలేని తనం సాగునీటి నిర్వహణ ప్రాజెక్టుల నిర్వహణ చేయలేని, చేతకానిలేని తనం వల్లనే పంటలు ఎండిపోతున్నాయన్నారు, రైతుల పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వం తన బాధ్యత మర్చిపోయింది కాబట్టే పంటలు ఎండిపోతున్నాయి ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ. 25 వేల రూపాయల చొప్పున పంటల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు,ఎండిన ప్రతి ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు,ఈ మేరకు రైతన్నలకు నష్టపరిహారం ఇచ్చేందుకు ఈ బడ్జెట్ లోనే నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరఫున మేము డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు, ఎండిపోయిన పంటల అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు రైతులకు అండగా భరోసాగా ఉండేందుకు ఆయా ప్రాంతాల్లో మా పార్టీ పర్యటిస్తుంది అన్నీ ఉన్న అంగట్లో శని అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సోయిలేదు బాధ లేదని ఆయన పేర్కొన్నారు,480 మందికి పైగా రైతన్నలు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు ,కేసీఆర్ మీద కోపంతో మేడిగడ్డను ఎండబెట్టడం వలన రైతన్నలకు ఇబ్బంది అవుతున్నది. కాళేశ్వరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక దోపిడీ చేస్తుంది.బ్రోకర్ల మాదిరి ప్రభుత్వమే ఇసుక వ్యాపారం చేస్తుందని ఆరోపించారు,గోదావరి పరివాహక ప్రాంతంలో పూర్తిగా పంటలు ఎండుతున్నా.రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడిగి నిలుచున్నది సాధారణంగా అత్యధిక వర్షపాతం రాష్ట్రంలో నమోదు అయిన జలాలను వాడుకునే తెలివి ప్రభుత్వానికి లేదని కేటీఆర్ తెలిపారు,కృష్ణా జలాలను వాడుకొని కృష్ణ పరివాహక ప్రాంతంలో సమృద్ధిగా పంటలు పండించాము గతంలో ఎండిన పంటలు ఈరోజు ఎందుకు ఎండిపోతున్నాయి ,ఈరోజు తెలంగాణ పంటలను, రైతన్నలను ఎండబెడుతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం 22% కృష్ణా నీటిని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాడలేదు అందుకే పంటలు ఎండిపోతున్నాయ ని కేటీఆర్ అన్నారు,రైతన్నలు తమ పంటలను మేకలు, గొర్లకు మేతగా వేసే పరిస్థితి ఉంది ,దేవాదులకు పంపుల నిర్వాణ కోసం రూ. 6 కోట్ల రూపాయలు ఇవ్వకపోవడం వలన రూ. 600 కోట్లకు పైగా నష్టం జరిగింది. లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నది ,మా నాయకులు ఈ దున్నపోతు ప్రభుత్వాన్ని మొద్దునిద్ర లేపే దాకా దేవాదుల పంపులను పట్టించుకోలేదు ,అందుకే అంటున్నాము ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు, కాలం తెచ్చిన కరువు కాదంటున్న కేటీఆర్ అన్నారు, రేవంత్ రెడ్డి కేసీఆర్ పైన ఉన్న గుడ్డి ద్వేషంతో తెచ్చిన కరువు ఇది అని కేటీఆర్ విమర్శించారు, ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లు హరీష్ రావు, కమలాకర్. వివేకానంద గౌడ్, సుధీర్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి , కౌశిక్ రెడ్డి ,వెంకటేష్, లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి,సత్యవతి రాథోడ్, వాణిదేవి తదితరులు పాల్గొన్నారు,

# బడ్జెట్ లో పెంచిన నిధులు అన్ని పద్దులకు పంచారు

## - బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు

( రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, మార్చి** బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు,తెలంగాణ శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2025-26 రాష్ట్ర బడ్జెట్ రూ.3,04,965 కోట్లు. గత 2024-25 బడ్జెట్ రూ.2.91లక్షల కోట్లు ( కేవలం 4 శాతం పెంపు)పెంచిన నిధులను అన్ని పద్దులకు పంచిన్రు అని కాసం అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వానికి బడ్జెట్ రూపకల్పన చేయడమే తెలియదన్నట్లుగా ఉందన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7 లక్షల కోట్ల అప్పులపాల్జేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల కాలంలో లక్షా 52 వేల కోట్ల అప్పు చేసిందని చెబుతోంది.ఓవైపు అప్పుల్లో తేలుతున్న రాష్ట్రంలో రెవెన్యూ మిగులు రూ. 2,738 కోట్లుగా చూపెట్టారు. రూ. 54 వేల కోట్లుగా ద్రవ్యలోటుగా చూపెట్టారు. అంటే.. 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో రూ. 54 వేల కోట్లు ఖర్చుపెట్టే పరిస్థితి లేదన్నట్లుగానే కనపడుతోంది. రెవెన్యూలోటు ఉన్న రాష్ట్రంలో రెవెన్యూ మిగులు నిధులు చూపెట్టడమేంటి..?గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఫ్రేమ్ వర్క్ చేసిన బడ్జెట్ కు కొన్ని మార్పులు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం 2025-26 బడ్జెట్ ను రూపొందించినట్లు కనపడుతోంది. కేసీఆర్ అద్దంలో రేవంత్ రెడ్డి మొహం చూసుకుంటున్నరని వెంకటేశ్వర్లు విమర్శించారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ గమనిస్తే రూ. 33 వేల కోట్ల రెవెన్యూ లోటు చూపించారు. దాంట్లో అర్థం ఉంది. 2017 సంవత్సరం నుంచి రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రాలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నిధులిచ్చి, రెవెన్యూ లోటును పూడ్చే ప్రయత్నం చేస్తోందన్నారు,17 రాష్ట్రాల్లో రెవెన్యూ లోటును పూడ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందనీ కాసం పేర్కొన్నారు, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రెవెన్యూ లోటును ఒప్పుకోవడం లేదు. దీంతో రాష్ట్రం నష్టపోతోంది. రూ. 54 వేల కోట్ల రెవెన్యూలోటును ప్రస్తావిస్తే కేంద్ర ప్రభుత్వ సాయం అందేదన్నారు, 6 గ్యారంటీల అమలుకు సంబంధించి ఈ బడ్జెట్ లో నిధులను కేటాయించలేదన్నారు, రాష్ట్రంలో ఆదాయం కోసం ప్రభుత్వ ఆస్తులను తెగనమ్ముకునే ప్రయత్నం చేస్తుంది తప్పితే మరే ప్రత్యామ్నాయ ఆలోచన చేయడంలేదని ఆయన విమర్శించారు,భట్టి విక్రమార్క ప్రసంగం అంతా డొల్ల.అంతా భోగస్. అని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలకు బదులుగా, కమీషన్ల కోసం ఖర్చు చేసే విధంగా బడ్జెట్ రూపొందించింది.2025-26 కాంగ్రెస్ బడ్జెట్ కామన్ మెన్ బడ్జెట్ కాదు.కమీషన్ల కోసం మాత్రమే ప్రవేశపెట్టిన బడ్జెట్ అంటూ కాసం విమర్శించారు,ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని చెప్పారు. బీసీ సంక్షేమానికి రూ.11,405 కోట్లు కేటాయించినట్లు చెప్పారు, కానీ గత ఏడాది నిధులను ఖర్చు చేయలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో తానే న్యాయమూర్తులతో మాట్లాడినట్లు, గొప్పగొప్ప న్యాయవాదులను ఎంపిక చేసి సుప్రీంకోర్టులో మాట్లాడించినట్లు గొప్పలుచెప్పుకుంటున్నరు.రాజకీయాల్లో తాను గెలిచేందుకు మాదిగ సామాజికవర్గం ప్రజలు జెండాలు మోసినందుకే.. ఈరోజు ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేశామని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి వందిమాగధులతో చప్పట్లు కొట్టించుకుంటూన్నరు. ఎస్సీ వర్గీకరణను రాజకీయంగా ఉపయోగించుకోవడం మాత్రమే వారికి తెలుసు!" అని అన్నారు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ ఎక్కడా చేయలేదు. కేవలం తెలంగాణలోనే ఎస్సీ వర్గీకరణ చేశామని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని కాసం అన్నారు,ఎస్సీ వర్గీకరణ కోసం మిగతా రాష్ట్రాల్లో ఎక్కడా ఉద్యమం జరగలేదు. కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, తెలంగాణలో ఉద్యమం జరిగింది. దానికి మీరు గొప్పలు చెప్పుకోవడం ఏంటి? ఎస్సీ వర్గీకరణ చేయడాన్ని భారతీయ జనతా పార్టీ ముందుండి నడిపింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణను రాజకీయ లబ్ధికి వాడుకుంటోంది. బడ్జెట్ గురించి ప్రజలకు ఏ మేలు జరగనుందో చర్చ జరగకుండా చేస్తున్నరు.నిరుద్యోగ యువతను నిట్టనిలువునా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. బడ్జెట్ లో నిరుద్యోగ భృతి కోసం నిధులు ఎందుకు కేటాయించలేదు..?అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇదే చివరి బడ్జెట్ అవుతుందేమోనని ప్రజలు భావిస్తున్నారని కాసం వెంకటేశ్వర్లు తెలిపారు,




# మెక్ డొనాల్డ్స్ కార్పొరేషన్ తో రాష్ట్ర ప్రభుత్వం భారీ ఒప్పందం : సీఎం రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 19:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధ వారం ప్రఖ్యాత అమెరికన్ మల్టీనేషన్ ఫుడ్ చైన్ కంపెనీ మెక్‌డొనాల్డ్స్ కార్పొరేషన్ చైర్మన్ , సీఈవో క్రిస్ కెంజిన్స్కీ తో సమావేశమయ్యారు. చర్చల అనంతరం మెక్‌డొనాల్డ్స్ సంస్థ తెలంగాణ ప్రభుత్వంతో భారీ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. మెక్‌డొనాల్డ్స్ పెట్టుబడుల కోసం దేశంలోని ప్రముఖ నగరాలు పోటీపడినా, హైదరాబాద్ నగరంలోని సానుకూలతలు, ఇక్కడ అందుబాటులో ఉన్న నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, బహుళజాతి కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం తదితర అంశాలను ముఖ్యమంత్రి వివరించి, మెక్ డొనాల్డ్స్ సంస్థ తన గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేలా ఒప్పించారు.గడిచిన 15 నెలల కాలంలో తెలంగాణలో చోటుచేసుకున్న అభివృద్ధి, యువతకు నైపుణ్యతలు నేర్పించడానికి ఇస్తున్న ప్రోత్సాహం, అందుకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వివరాలను ముఖ్యమంత్రి మెక్‌డొనాల్డ్స్ కంపెనీ



ప్రతినిధులకు వివరించారు. మెక్‌డొనాల్డ్స్ తమ గ్లోబల్ ఆఫీసును ఏర్పాటు చేయడమే కాదు, భారత దేశ వ్యాప్తంగా ఉన్న తమ రెస్టారెంట్ ఆపరేషన్ల కోసం తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నుంచి శిక్షణ పొందినవారిని తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.మెక్‌డొనాల్డ్స్ ఫుడ్ చైన్‌కు అవసరమయ్యే వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను కూడా ఇక్కడే కొనుగోలు చేసినట్లయితే అది తెలంగాణ వ్యవసాయ అభివృద్ధికి, వ్యవసాయదారులకు లాభదాయకంగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో మానవ వనరులు, జీవన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్న కారణంగానే బెంగళూరును కాదని హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ కేపబులిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు సంస్థ చైర్మన్, సీఈవో క్రిస్ చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటయ్యే మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసు తొలి దశలోనే 2,000 మందికి ఉద్యోగాలను కల్పిస్తుందని, భవిష్యత్తులో మరికొన్ని వేల ఉద్యోగాలకు అవకాశం ఉంటుందని క్రిస్ వివరించారు.మెక్‌డొనల్డ్స్ సంస్థకు తెలంగాణలో ప్రస్తుతం 38 ఔట్‌లెట్లు ఉండగా, రాబోయే కాలంలో ప్రతిఏటా 3 నుంచి 4 కొత్త ఔట్‌లెట్లను.. అది కూడా ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో నెలకొప్పడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ఈ సమావేశంలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ బిజినెస్ ప్రెసిడెంట్ స్కై అండర్సన్ ,చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బానర్ ,జీబీఎస్ హెడ్ దిశాంత్ కైలా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ,సీం కార్యదర్శి అజిత్ రెడ్డి , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డాటాబేస్ (విడ్) ప్రకారం **2023**లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు **22.6** శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన **40** శాతం జనాభా వాటా జాతీయాదా యంలో **43.9** నుండి **46.6** శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు **1950**వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి **50** శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో **25.5** నుండి **15.8** శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జిఎస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

# ఇందిరమ్మ రాజ్యం పేరుతో కాంగ్రెస్ మోసం

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 19:** బుధ వారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్ మాట్లాడారు ,"ఇందిరమ్మ రాజ్యం పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ రాష్ట్రంలో ఏ వర్గాన్నీ సంతృప్తిపరచలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసపూరితంగా ఉందని విమర్శించారు ,6 గ్యారంటీలను తుంగలో తొక్కిన బడ్జెట్ - కాంగ్రెస్ మోసం బయటపడింది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చాలా గొప్పగా హామీలిచ్చింది. ఇందిరమ్మ రాజ్యం వస్తుందని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను అనేక రకాలుగా మోసం చేసింది.

బడ్జెట్ ప్రవేశపెట్టక ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యాన్సర్ స్టేజ్ లో ఉందంటూ ప్రజలను భయపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని దోషపూరితంగా చిత్రీకరిస్తోంది.

వృద్ధుల పట్ల ఘోరమైన అన్యాయం చేసింది. పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెంచలేదు. ఇప్పుడు కొత్తగా పెన్షన్లకు కూడా స్థానం కల్పించలేదు

బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క గారు అమృత్ పథకం వంటి కేంద్ర ప్రభుత్వం నిధుల భాగస్వామ్యంతో నడుస్తున్న పథకాలను గురించి చదవారు. రాష్ట్ర ప్రజలను తాగుడుకు బానిస చేసి అనారోగ్యానికి గురిచేసి ప్రభుత్వ ఖజానాను నింపుకునేలా వ్యవహరిస్తోంది.నిన్న, మొన్న శాసనసభలో బీసీ రిజర్వేషన్లపై చర్చ జరిగింది. బీసీలను ఆదుకోవడానికే కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లుగా మాట్లాడారు. ఈరోజు బీసీలకు బడ్జెట్ లో మొండిచేయి చూపారు.ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు ఖర్చుపెడతామని చెప్పారు. బీసీ సబ్ ప్లాన్ నిధుల కింద గత సంవత్సరం బడ్జెట్ కేటాయించారు. కాని నయా పైసా ఖర్చు చేయలేదు. ఈ బడ్జెట్ లో బీసీ సబ్ ప్లాన్ పదాన్నే ఉచ్చరించలేదని పాయల్ శంకర్ అన్నారు,గత 2024-25 బడ్జెట్ లో రాష్ట్ర రైతులనుఆదుకుంటామన్నరు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమాపథకంలోభాగస్వామ్యమవుతామని, పంటల బీమా పథకం తీసుకొచ్చి, పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఫసల్ బీమా పథకం ఊసే లేదు - గతంలో వేలకోట్ల రూపాయలు కేటాయించినా నయా పైసా ఖర్చు చేయలేదు!గతంలో పంటల బీమా పథకం కోసం వేలకోట్ల రూపాయలు కేటాయించి, నయా పైసా ఖర్చు చేసింది లేదు. ఈ సంవత్సరం అయితే పంటల బీమా ఊసే లేదు. బడ్జెట్ లో కేటాయింపుల్లేవు.రైతు భరోసా కింద రూ.19 వేల కోట్లు బకాయిలు ఉన్నా 2025-26 బడ్జెట్ లో కొత్తగా నిధులు కేటాయించలేదు!2025-26 బడ్జెట్ లో వ్యవసాయ శాఖకు రూ.24,439 కోట్లు కేటాయించారు. కాని, అందులో రూ. 19 వేల కోట్ల మేర బకాయి ఉన్న రైతు భరోసా కే అవసరం. రాష్ట్రంలో 50 శాతం మేర రైతులకు రుణమాఫీ కాలేదని రైతులు ఎక్కడికక్కడ ధర్నాలు చేస్తున్నారు. ఈ బడ్జెట్ లో రైతులకు రుణమాఫీ కోసం నిధులు కేటాయిస్తారని రైతులు ఆశపడ్డరు. కాని, నిధులు కేటాయించలేదు.

నిరుద్యోగ యువతీయువకులకు రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి జాడలేదని ఆరోపించారు,

ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. గతంలో రూ. 9148 కోట్లు కేటాయింపులు చేశారు.

ఇందిరమ్మ ఇండ్లు 3,500 అని చెప్తున్నారు, కానీ గతేడాది కేటాయించిన రూ. 9,148 కోట్లు ఖర్చు చెయ్యలేదేంటి?ఈ సంవత్సరం మరో 3,500 ఇందిరమ్మ ఇండ్ల చొప్పున కేటాయిస్తామన్నరు. కాని, ఇందిరమ్మ ఇండ్ల కోసం కేటాయింపులు మాత్రం అరకొర మాత్రమేరాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇంతవరకు ఏ ఒక్కరికీ రూ. 10 లక్షల చొప్పున వైద్యసాయం అందలేదు. ఆరోగ్య శ్రీ కార్డులు తీసుకెళ్తే ఆసుపత్రుల్లో రిజెక్ట్ చేస్తున్నారు!

రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డులు తీసుకెళ్తే ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఆసుపత్రిలోకి రానివ్వడం లేదు.

ప్రపంచంలోనే హైదరాబాద్ ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ.. బడ్జెట్ లో నిధుల కేటాయింపు లేదు. గత బడ్జెట్ లో హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ. 10 వేల కోట్లు కేటాయిస్తే, అందులో కనీసం 10 శాతం కూడా ఖర్చు చేయలేదు. ఔటర్ రింగ్ రోడ్, ఓల్డ్ సిటీ మెట్రో ప్రాజెక్టులకు నిధులే లేవు.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీసి, ప్రజల మద్దతుతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేవరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో దావోస్ వెళ్లి తెలంగాణలో పరిశ్రమల కోసం పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. కాని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే పరిశ్రమలకు ఇవ్వాల్సిన రాయితీలను ఇవ్వడం లేదు. దీంతో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం లేదు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వేధించడంతో ధర్నాలు చేసే పరిస్థితి వచ్చింది.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి గొప్పగా సాయం చేయకపోతే.. రాష్ట్రంలో పరిస్థితి మరింత దారుణంగా ఉండేది.కాంగ్రెస్ ప్రభుత్వం గత 15 నెలల పాలనలో రూ. లక్షా 50 వేల కోట్ల మేర అప్పులు చేసింది. కాని, ప్రజలకు ఒరిగిందేమీలేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ వ్యాఖ్యానించారు,

# మలుపులు తిరుగుతున్న రన్యా రావు కేసు





**బెంగళూరు, మార్చి 19, ( వెలుతురు)**

బెంగళూరు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నటి రన్యా రావుకు కష్టాలు రెట్టింపయ్యాయి.రన్యారావు.. అమ్మాయి బాగుందని..ముచ్చటపడేరు. ఖతర్నాక్ లేడీ. అమ్మాయి హీరోయిన్ కదాఅని జాలిపడేరు.. .పక్కా ఫోర్ట్వంటీ. ఇప్పడీ బంగారు తల్లి పేరు దేశం మొత్తం మార్మోగుతోంది. గోల్డ్ స్మగ్లింగ్ స్కూల్‌లో కొత్త పాఠాలు నేర్చుకుని.. కిలోల లెక్కన బంగారాన్ని చాలా పకడ్బందీగా.. పద్ధతిగా తరలిస్తూ కోట్లు వెనకేసుకుని కూర్చుంది. దొంగ బంగారాన్ని దొర వేషంలో దొంగచాటుగా చేరవేయడంలో ఎన్ని డిగ్రీ పట్టాలు తీసుకుందో కానీ.. కాళ్ల పట్టీల దగ్గర నుంచి నుదుటి పాపటి దాకా పసిడిని ఒడిసి పట్టిదంంటే తస్సాదియ్యా మానవుడి కంటికి కనిపించదు. %ూ×% టెక్నాలజీ కెమెరాకు చిక్కదు. రన్యా రావు బెయిల్ పిటిషన్‌పై విచారణను బెంగళూరు కోర్టు వాయిదా వేసింది. రన్యా రావుతో పెళ్లి విషయంపై ఆమె భర్త జతిన్ హుక్కేరి కోర్టుకు సంచలన విషయాలు వెల్లడించారు. రన్యతో తనకు గత నవంబరులో పెళ్లి జరిగిందని , కాని డిసెంబర్ నుంచే తాము విడిగా ఉంటున్నామని కోర్టుకు తెలిపారు. కాకపోతే తాము అధికారికంగా విడిపోలేదని, కొన్ని కారణాల వల్ల వేరుగా ఉంటున్నామని చెప్పారు.బంగారం స్మగ్లింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగు లోకి వచ్చాయి. బెంగళూరు మాత్రమే కాకుండా గోవా , ముంబై నుంచి కూడా రన్యా రావు దుబాయ్‌కు వెళ్లినట్టు %ణ=×% అధికారులు వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులతో బంగారం స్మగ్లింగ్ జరుగుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. 45 సార్లు దుబాయ్‌కు ఉదయం వెళ్లిన రన్యా సాయంత్రానికి తిరిగి వచ్చినట్టు తెలిపారు.గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రన్యా రావు భర్త జతిన్‌పై ఈనెల 24వ తేదీ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కర్నాటక హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే జతిన్‌కు వ్యతిరేంగా పిటిషన్ వేస్తామని %ణ=×% అధికారులు వెల్లడించారు. గత నవంబర్‌లో బెంగళూరులోని హెూటల్ తాజ్ వెస్ట్ ఎండ్‌లో రన్య- జతిన్ వివాహం జరిగింది. . ఈ సింగారమ్మ గోల్డ్ దెబ్బకు ఇప్పుడు కర్నాటక రాజకీయ కూసాలు కదిలిపోతున్నాయి. అసలే కన్నడ పాలిటిక్స్ ఎంత ఇంపుగా ఉంటాయో అందరికి తెలుసు. ఎక్కడ ఏ దగుల్బాజీ దందా జరిగినా.. దానికి అక్కడి పాలిటిక్స్‌కు లింకయి సింకై.. రచ్చ రచ్చ చేస్తుంటాయి. ఇప్పుడదే జరుగుతోందక్కడ. పోనీ అక్కడ దాకా ఆగిందా అంటే.. ఐపీఎస్ ఆఫీసర్ల దాకా పాకింది. ప్రొటోకాల్ రగడ అంటుకుంది. పోనీ అంతటితో ఆగిందా అనుకుంటే..చివరకు మన టాలీవుడ్ కొంపకూ నిప్పు అంటుకుంది. తరుణ్ రాజ్ కొండూరు అట. పాపం ఈ పిలకాయ పరిచయం అనే సినిమాతో టాలీవుడ్ జనాలకు పరిచయం అయ్యాడు. తర్వాత పత్తాలేకుండా పోయాడు. చివరికి రన్యారావు పణ్యమా అని ఈ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో తేలాడు.పసిడి దందాలో ఈ పిలకాయకీ ఘనమైన వాటానే ఇచ్చింది రన్యా మేడమ్. తురుణ్‌కు విరాట్ అని ఇంకో పేరు కూడా ఉంది. రన్యారావుతో 2019నుంచి తరుణ్‌రాజ్‌కు పరిచయం ఉన్నట్లు డీఆర్ఐ విచారణలో తేలింది. అప్పట్నుంచి క్రమ క్రమంగా రన్యారావుతో క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగిస్తూ, అవి కాస్తా అక్రమాలకు దారి తీసేంతగా వారి మధ్య బంధం బలపడిందట. అదెలాగో చెప్పే ముందు మనం రన్యారావు తన స్టేట్‌మెంట్‌లో ఎన్ని సుద్ధపూస కబుర్లు చెప్పిందో ఇక్కడ నోట్ చేయాల్సిన అవసరం ఉంది. నేను చాలా అమాయకురాలిని. ఫస్ట్ టైమ్ గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్నాను. గతంలో ఎన్నడూ ఇలాంటి దొంగపని చేయలేదు. యూట్యూబ్‌లో గోల్డ్ స్మగ్లింగ్ ఎలా చేయాలో నేర్చుకున్నాను. దాని ప్రకారమే బంగారం తరలించే పనికి ఒప్పుకున్నాను. అంతే తప్ప నాకెలాంటి పాపం తెలియదు. నేను చాలా మంచిదాన్ని అంటూ ఓ స్టేట్‌మెంట్ పోలీసులకు ఇచ్చింది. ఇంకో స్టేట్‌మెంట్‌లో ఎవడో తనను బ్లాక్‌మెయిల్ చేశాడని, బంగారం తరలిచ్చేలా తనపై ఒత్తిడి చేశాడని, అందుకే తానిలా చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది.రావుపై బీజేపీ ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె తన శరీరంలోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచి స్మగ్లింగ్ చేసిందన్నారు. "మంత్రులకు ఈ కేసుతో సంబంధం ఉంది. సెక్యూరిటీని దుర్వినియోగం చేశారు. శరీరం లోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచారు. కేంద్రం ఎవరిని కాపాడే ప్రయత్నం చేయలేదు. కస్టమ్స్ అధికారుల ప్రమేయం ఉంటే కచ్చితంగా వాళ్లపై కూడా చర్యలు ఉంటాయి" బసన్నగౌడ పాటిల్ వ్యాఖ్యానించారు.

( ఆధ్యాత్మికచింతన )

## సాయం చేయడం ఆదృష్టం !

**తిరుమల,మార్చి19( వెలుతురు):** ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు. హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు- హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

# చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి

- అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా.
- డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.



**హైదరాబాదు వెలుతురు మార్చి 19:** 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 40,231 కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నా రు. ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు 2023- 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు కాగితాల్లో అంకెలుపెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయని నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలని చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు దళితుల యొక్క ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందన్నారు.

## ఎస్ పి డి సి ఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూక్ చేతుల మీదగా చెస్ లో మొదట బహుమతి తీసుకున్న ఉదయశ్రీ




**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** గౌరవ ఎస్ పి డి సి ఎల్ సిఎండి ముషారఫ్ అలీ ఫరూక్ చేతుల మీద గా చెస్ లో మొదట బహుమతి తీసుకున్న " ఉదయ శ్రీ" ట్రాన్సకో మరియు డిస్కం మహిళల రాష్ట్ర స్థాయి చెస్ పోటీ లో మొదట బహుమతి పొందిన "ఉదయ శ్రీ "విద్యుత్ ఉద్యోగులందరు అభినందనలు తెలిపినారు. వారిలో విద్య రాణి, స్నేహలత, అరుణ, సరిత, కవిత, రజిత , రమాదేవి , దివ్య, శ్రీదేవి, సునీత, పుష్పా, విద్య ఉజ్వల, జాన్సీ,స్వాతి, విజయ శ్రీ, శాంతి వరలక్ష్మీ, భారతీ, రాజేశ్వరి,ఈ సందర్భంగా సరూర్ నగర్ సర్కిల్ మహిళలుందరు అభినందించారు.

## ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శంకర్ నాయక్ గారికి అభినందనలు తెలిపిన బీసీ నేత జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బడుగు బలహీన వర్గాల నాయకుడు నల్గొండ జిల్లాకు చెందిన కే.శంకర్ నాయక్ ను అసెంబ్లీ లాబీల్లో కలిసి అభినందనలు తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ పగలు, రాత్రి అనే తేడా లేకుండా అధికారం ఉన్న లేకపోయినా బడుగు జనుల కోసమే పనిచేస్తున్న శంకర్ నాయక్ ఈ పదవి దక్కడం పట్ల బడుగు బలహీన వర్గాలందరూ హర్షిస్తున్నారని అన్నారు.భవిష్యత్తులో మంత్రి పదవి శంకర్ నాయక్ గారికి దక్కాలని ఆకాంక్షించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఉన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు తీరని అన్యాయం

***56 శాతం ఉన్న బీసీలకు 3.6 శాతం బడ్జెటా??***

***ఇదెక్కడి సామాజిక న్యాయం : జాజుల లింగంగౌడ్***

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:**



2025-2026 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను చించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రూ.3,04,965 కోట్ల బడ్జెట్లో 56 శాతం ఉన్న బీసీలకు కేవలం ముష్టి వేసినట్లు 3.6 శాతం రూ.11,405 కోట్లు కేటాయించి బీసీలను అవమానపరిచారని అన్నారు ఈ యొక్క బడ్జెట్ బీసీలకు ఏ విధంగా ఏ మూలకు సరిపోతాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పాలి.బీసీలకు స్థానిక సంస్థల్లో మరియు విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్న మీరు బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఎందుకు ఈ వివక్షత చూపిస్తున్నారు.బడ్జెట్లో ఇంత తక్కువ నిధులు కేటాయించడంలో ఆంతర్యమేమిటి ఇది వివక్షత కాదా?? అని ప్రశ్నిస్తున్నామ్. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారము ప్రతి సంవత్సరము బీసీలకు 20వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. బడ్జెట్ ను సవరించైనా సరే బీసీలకు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం

# అంకెల గారడిగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

### విద్యా రంగానికి 7.5% నిధులను మాత్రమే కేటాయించడాన్ని బిఆర్ఎస్వి పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

- ఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** బుధవారం ప్రవేశ పెట్టిన 2025-2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్ పూర్తిగా అంకెల గారడిగా ఉంది. అమలుకాని హామీలను ఇచ్చి,ప్రజలను మోసం చేస్తూ అధికారం చేపట్టిన ఈ ప్రభుత్వం, పథకాలను అమలు చేయకుండా నానా అవస్థలు పడుతున్నారు. గత ఎన్నికల సమయంలో విద్యా రంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రగల్బాలు పల్కి, పోయిన బడ్జెట్లో 7.3% నిరాశ మిగిల్చి, నేడు ఈ బడ్జెట్లో కూడా 7.5 %(23,108 cr) మాత్రమే కేటాయించింది. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అని వారి నినాదాలతో ఈ బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. కానీ వారి నినాదాలు వాస్తవానికి మాత్రం సంక్షేమానికి ఆమడ దూరం, అభివృద్ధిలో వెనుకబాటు తనం, సుపరిపాలన శూన్యం మాత్రమే చూస్తున్నాం. బిఆర్ఎస్వి పార్టీ ప్రభుత్వం లో ఉన్నప్పుడు విద్యారంగానికి , యూనివర్సిటీలకు,గురుకులాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి, అద్భుతంగా అభివృద్ధి పరిచింది. కానీ ఈ ప్రభుత్వం యూనివర్సిటీ, గురుకులాలను నిర్లక్ష్యం చేస్తూ, విద్యార్థుల మరణానికి కారణమౌతున్నాయి. గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలను 200%,డైట్ చార్జీలు 40% పెంచుతామని గత బడ్జెట్లో నే అన్నారు. మళ్ళీ గతంలో మాదిరే ఇప్పుడు కాస్మొటిక్, డైట్ చార్జీలు 200%,40% అంటున్నారు. అంటే గతంలో ఈ కేటాయింపులు జరగలేదా?, మీ బడ్జెట్ నిధులు నీటి మూటలేనా? అని అడుగుతున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు, విద్యావంతులు, మేధావులు అన్ని గమనిస్తూనే ఉన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి,మాటలు నిలబెట్టుకోవాలని కోరుతున్నాం. విద్యారంగ సమస్యల మీద అసెంబ్లీ ముట్టడి చేసిన కూడా మీ వైఖరి మారలేదు, వందేళ్లకు పై బడి ఉన్న ఉస్మానియా యూనివర్సిటీకి 1000కోట్లు, రాష్ట్రంలో లోని అన్ని యూనివర్సిటీ లను అభివృద్ధి చెయ్యాలి. అలాగే యూనివర్శిటీ లో ఉన్న బోధన, బోధనేతర ఖాళీలను తక్షణమే భర్తీ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాం.లేని పక్షంలో విద్యారంగ సమస్యలు తీరెంత వరకు బిఆర్ఎస్వి తరుపున మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.

### శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో
# గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్



**హైదరాబాద్, వెలుతురు 19 మార్చి 2025:** శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాల (SWEC), సైన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో విజయవంతమైన గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌ను నిర్వహించింది, USA, యూకే, యూరప్ మరియు ఆస్ట్రేలియా నుండి దాదాపు 20 ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల ప్రతినిధులను ఒకచోట చేర్చింది. ఈ శిఖరాగ్ర సమావేశంలో ముఖ్యాంశం ఏమిటంటే, ఎకోల్ డి కామర్స్ డి లియోన్ విశ్వవిద్యాలయం మరియు SWEC మధ్య అవగాహన ఒప్పందం (MoU)పై సంతకం చేయడం, పరిశోధన మరియు అభివృద్ధి, విద్యార్థుల మార్పిడి మరియు జ్ఞాన భాగస్వామ్యంలో సహకారానికి మార్గం సుగమం చేసింది. పాల్గొన్న విశ్వవిద్యాలయాలలో సెంట్రల్ మిచిగాన్ విశ్వవిద్యాలయం (USA), అక్రోన్ విశ్వవిద్యాలయం (USA), ముర్డోక్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా) మరియు యూనివర్శిటీ కాలేజ్ బర్మింగ్‌హామ్ (యూకే) ఉన్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నర్మద, డీన్ అకడమిక్స్ డాక్టర్ శివనాగి రెడ్డి, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ ఎస్ జగదీష్, డీన్ పూర్వ విద్యార్థులు డాక్టర్ కె. సి. రవికుమార్, మరియు డీన్ మీడియా మరియు పిఆర్ డాక్టర్ నరేంద్ర కుమార్



అధ్యక్షత వహించారు. సైన్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఈ గౌరవనీయ విశ్వవిద్యాలయాలను SWEC క్యాంపస్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. రోజంతా జరిగిన ఈ కార్యక్రమం చివరి సంవత్సరం, మూడవ సంవత్సరం మరియు ఎంబీఏ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా పాల్గొనే విశ్వవిద్యాలయాలతో సమాచారాన్ని సేకరించడానికి మరియు అవకాశాలను అన్వేషించడానికి ఒక విలువైన వేదికను అందించింది.

## రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి...

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



**ఆల్విన్ కాలనీ మార్చి 19 వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషాముళ్ళపూడి ప్రధాన రహదారిలోని ఎల్లమ్మ చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గోవింద్ హోటల్ చౌరస్తా నుండి ఎల్లమ్మ చెరువు వరకు జరుగుతున్న వరద నీటి పైప్ లైన్ పనులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా పైప్ లైన్ పనులన్నీ పూర్తయ్యాయి అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలోనే పూర్తిచేస్తామని అన్నారు. ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ ను మల్లిస్తూ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా పూర్తిచేస్తూన్నామని తెలిపారు. ఎల్లమ్మ చెరువు వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డును నాణ్యత ప్రమాణాలతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, కుమార్, రామకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంపై చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ హర్షం

- యం.వి.రమణ రాష్ట్ర కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** స్థానిక సంస్థలు మరియు విద్యా ఉద్యోగాలలో బీసీలకు రిజర్వేషన్ లు 42 శాతం ఇవ్వడానికి రాష్ట్ర శాసనసభలో ఆమోదం తెలపడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ హర్షం వ్యక్తం చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి గారు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఢిల్లీ తీసుకు వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు, మంత్రులు అందుకు చొరవ చూపాలి. బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబిసిడి వర్గీకరణ చేసి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరుతున్నాం.

## అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర బడ్జెట్...

- యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్
- కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి మార్చి 19 వెలుతురు:** సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయమని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబిస్తుందన్నారు. ఒక వైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ రాష్ట్ర బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉందన్నారు. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్‌ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రశంసనీయమన్నారు. సవాళ్ళ పై స్వారీ చేస్తూనే రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుందన్నారు.

# రాష్ట్ర విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వము

- విద్యా రంగానికి అరకొర నిధుల కేటాయింపు పట్ల బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) నిరసన

**హైదరాబాద్ వెలుతురు మార్చి 19:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ విద్యారంగం పట్ల పూర్తి నిర్లక్ష్యము చేసింది. మాటలు మాట్లడినంతగా చేతలు లేకపోవడం విచారకరం. నేడు రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు అధ్వాన్న స్థితిలో ఉన్నవి. గత పాలకుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించి మేం అధికారంలోకి వస్తే ప్రభుత్వ బడులకు మహర్దశ తీసుకువస్తామని ఇకనుండి బడ్జెట్లో విద్యకు 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, గత సంవత్సరం 2024-25 లో ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 7.3% మాత్రమే నిధులు కేటాయించడం జరిగింది. అందుకు రాష్ట్రంలోని విద్యావేత్తలు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు ఈ నిధులు ఏమాత్రం సరిపోవని ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో 15% తగ్గకుండా నిధులు కేటాయించాలని మేధావులు, విద్యావేత్తలు, బాలల హక్కుల సంఘాలు ధర్నాలు, ర్యాలీలు, సెమినార్ లు, మీడియా సమావేశాల ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కానీ ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా 3,04, 965 కోట్ల మొత్తం బడ్జెట్ లో విద్యకు కేటాయించింది 23,108 కోట్లు మాత్రమే. గత బడ్జెట్ లో విద్యారంగానికి: 21,292 కోట్లు(7.3%) కేటాయిస్తే ఈ బడ్జెట్లో గత బడ్జెట్ కంటే 1,816 కోట్లు మాత్రమే అదనంగా అనగా రూ. 23,108 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. గత బడ్జెట్లో 7.3% కేటాయిస్తే, ఈ బడ్జెట్లో 7.57% మాత్రమే నిధులు కేటాయించడం జరిగింది. అనగా 0.26 శాతం మాత్రమే అదనంగా కేటాయించడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వ బడుల వసతుల కల్పనలో జాతీయస్థాయిలో 36 రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం 32వ స్థానంలో ఉందని, నాణ్యమైన విద్య, సమర్థవంతంగా బడుల నిర్వహణలో 27వ స్థానంలో ఉందని రాష్ట్ర ప్రభుత్వము నియమించిన తెలంగాణ విద్యా కమిషన్ తెలిపింది. మరి అలాంటి పరిస్థితుల్లో కమీషన్ రిపోర్టును కూడా పరిగణన లోనికి తీసుకోకుండా నేడున్న ప్రభుత్వ బడుల స్థితిని మెరుగు పరిచే విధంగా ఈ రోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యకు నిధుల కేటాయింపు జరుగలేదు. దాదాపు 650 గురుకులలకు నేటికీ స్వంత భవనాలు లేవు. అనేక పాఠశాలలు అధ్వాన్న స్థితిలో ఉన్నవి. ప్రభుత్వ పాఠశాలల్లో



**ఇంజమూరి రఘునందన్,**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్)

డ్రాప్ ఔట్ ఎడాదికేదాడు పెరుగుతుంది. విద్యకు అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఈ పాఠశాలల పట్ల నమ్మకం విశ్వాసం కల్పించాల్సిన ప్రభుత్వము విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేయడం తగదని బాలల హక్కుల సంక్షేమ సంఘం తీవ్ర నిరసన తెలుపుతుంది. ఇలాంటి చర్యలవల్ల రాష్ట్ర ప్రజలని ప్రైవేట్ విద్య వైపు నెడుతున్నట్లు ప్రభుత్వ విధానాలు ఉన్నాయనిపిస్తుంది. ప్రయివేట్ కార్పోరేట్ విద్యాసంస్థల మీద ప్రభుత్వ నియంత్రణ ఉందా! అనే సంశయం కలుగుతుంది. ప్రయివేట్ స్కూళ్ళల్లో విచ్చల విడి ఫీజులను నియంత్రించాలి. ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉంది. అందుకు ఇప్పుడు కేటాయించిన నిధులు సరిపోవు. బడ్జెట్లో విద్యారంగానికి తామే ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా 15% నిధులు కేటాయించాలని కోరుతున్నాము.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్..

- కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం..
- రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి లో ప్రకటన..
- ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన ప్రకారం చర్యలు
- అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి పాస్ చేయించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...
- భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తుంది..
- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి..

**కూకట్ పల్లి మార్చి 19 వెలుతురు:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేయించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం లోని కే.పి.హెచ్.బి కాలనీలోనీ తన కార్యాలయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీ దేశంలో ప్రాజెక్టులు కట్టింది, పరిశ్రమలు పెట్టి ఈ దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేయడం బీసీ వర్గాలకు భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా ఎంతో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో సైతం ఇచ్చిన హామీల కట్టుబడి పని చేస్తూ రాష్ట్ర సమాగ్రాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లతోపాటు ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు సైతం అసెంబ్లీలో పెట్టి ఆమోదింప చేయడం ఇది దేశ రాజకీయ చరిత్రలో మరుపురాని ఘట్టమన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పోరేటర్ బి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబురావు, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ లబ్ధి కోసమే నిరాధార ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నేతలు

- సీనియర్ నాయకులు ఎర్ర ఐలయ్య

**వెలుతురు, యాదగిరిగుట్ట, ( మార్చి 19 )**

తన ఎదుగుదలను చూసి రాజకీయంగా తనను ఓర్వలేకే నిరాధారమైన ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు పబ్బం గడుపుకుంటున్నారని యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎర్ర ఐలయ్య అన్నారు . బుధవారం ఆయన యాదగిరిగుట్టలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను గతంలో రాజపేట మండల పరిధిలో నర్సింలు అనే వ్యక్తి వద్ద ఎకరం భూమిని నిబంధనల ప్రకారమే కొనుగోలు చేసి వ్యాపారరీత్యా ప్రభాకర్ అనే వ్యక్తికి అమ్మానని తెలిపారు. కానీ దురుద్దేశపూర్వకంగా దీనిని కొందరు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తాను ఎవరి భూమిని కబ్జా చేయలేదని, వ్యాపార రీత్యా చట్ట ప్రకారం తాను కొనుగోలు చేసిన భూమిని మాత్రమే ఇతరులకు అమ్మానని అన్నారు. తాను ఎన్నో ఏళ్లుగా వ్యాపారంలో ఉన్నానని, నిబంధనల ప్రకారమే తాను వ్యాపారం చేస్తున్నానని అన్నారు. తాను కొనుగోలు చేసిన భూమికంటే ఎక్కువ భూమిని ఎక్కడా ఆక్రమించుకోలేదని అన్నారు. తాను ఎకరం కొనుగోలు చేసి దానిని మాత్రమే మరొక వ్యక్తికి నిబంధనల ప్రకారమే అమ్మానని అన్నారు. కానీ కర్రే వెంకటయ్య ఓర్వలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.



ఆయన ఇలాగే లేనిపోని, నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు. అవసరమైతే ఇదే అంశంపై గ్రామంలో అయినా ఎక్కడైనా బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. అవసరమైతే దేవుడిపై ప్రమాణానికి కూడా తాను సిద్ధమని, మరి ఆయన సిద్ధమా ? అని సవాలు విసిరారు. ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని, కానీ చీటికిమాటికి ఆయన పేరును ఇందులో తీసుకురావడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. లేకపోతే వారికి తగిన విధంగా ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు . దీనిపై ఎలాంటి బహిరంగ చర్చకు అయినా, న్యాయపరంగా పోరాటానికి అయినా తాను దేనికైన సిద్ధమని అన్నారు. ఇందుకు బిఆర్ఎస్ నాయకులు సిద్ధమా ? అని ప్రశ్నించారు. అదేవిధంగా ఆకుల నర్సింలు మాట్లాడుతూ తాము నిబంధనల ప్రకారమే సత్తమ్మ అనే వ్యక్తి వద్ద రెండు ఎకరాలు కొనుగోలు చేశానని అందులో ఒక ఎకరం మల్లాపురం గ్రామానికి చెందిన ఎర్ర ఐలయ్యకు అమ్మానని చెప్పారు. ఇందులో నిబంధనలు ఉల్లంఘించలేదని చట్ట ప్రకారమే వ్యవహరించామని అన్నారు. ఎవరి భూమిని తాము కబ్జా చేయలేదని అన్నారు. అనంతరం పిట్టల ప్రభాకర్ మాట్లాడుతూ తాను ఎర్ర ఐలయ్య వద్ద నుండి ఎకరం భూమిని కొనుగోలు చేశానని చెప్పారు. కానీ తనను గ్రామంలో కొందరు వ్యక్తులు ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. తాను ఈ అంశంపై న్యాయపరంగా పోరాటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. తాను పూర్తిగా చట్టప్రకారమే భూమిని కొనుగోలు చేశానని ఆయన తెలిపారు. అదేవిధంగా రఘునాథపురం గ్రామానికి చెందిన సత్తమ్మ అనే మహిళ మాట్లాడుతూ తన భర్త వద్ద నుండి తనకు రావలసిన భూమి వచ్చిందని, దానిని చట్ట ప్రకారమే ఇతరులకు అమ్మానని అన్నారు. కానీ కొందరు వ్యక్తులు తనను బెదిరింపులకు గురిచేస్తూ, తన భూమిని తిరిగి వారు అక్రమంగా కబ్జా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అధికారులు తగిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మల్లాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎర్ర ఐలయ్యతో పాటు ఆకుల నర్సింలు , పిట్టల ప్రభాకర్ , సత్తమ్మ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీపై విమర్శలు చేస్తే సహించేది లేదు

- బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్

**వెలుతురు , యాదగిరిగుట్ట , ( మార్చి 19 )**

ప్రధాని నరేంద్ర మోడీని విమర్శిస్తే సహించేది లేదని బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలేరు ఎమ్మెల్యే మొన్న అసెంబ్లీలో మాట్లాడుతూ బీజేపీ రాక ముందు కాంగ్రెస్ ప్రధాని చేసినటువంటి అప్పు కంటే , బిజెపి వచ్చాక ప్రధాని మోడీ చేసినటువంటి అప్పు చాలా చాలా ఎక్కువ అని అన్నారని దీనిని తాము ఖండిస్తున్నామని అన్నారు . త్వరలో మోడీ ఈ దేశాన్ని అమ్మేస్తారని స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో అన్నారని ఇలాంటి వ్యాఖ్యలు సమంజసం కాదని అన్నారు. ఈ వ్యాఖ్యలు ఎమ్మెల్యేకు తగవు అని అన్నారు. ఎమ్మెల్యే దేశ ప్రధానిని విమర్శించే ముందు వెనకా ముందు చూసుకోవాలని అన్నారు. ఆయన స్థాయిని మరిచి దేశ ప్రధానిని అగౌరవపరిచే విధంగా విమర్శించారని తక్షణమే ఈ వ్యాఖ్యలను ఆయన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు జీడీపీ 113 లక్షల కోట్లు




ఇప్పుడు భారతదేశ జీడిపి 2 లక్షల 772 లక్షల కోట్లు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 15 నెలల్లో 1,500 కోట్ల అప్పు చేసినటువంటి చరిత్ర మీది అని అన్నారు. ఇవన్నీ మర్చిపోయి దేశ ప్రధాని ప్రపంచ నేత మోడీ పైన ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తిరగబడే రోజు వస్తుంది అని అన్నారు. ముందు మీరు సొంత నియోజకవర్గాన్ని పట్టించుకోవాలని, నియోజకవర్గం లో నీళ్లు లేక పంట పొలాలు ఎండిపోయి పాడి రైతులకు పాల బిల్లులు రాక, కరెంటు కష్టాలతో రైతన్నలు హరిగోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్లో 24 గంటలు పని చేసే ఒక డాక్టర్ లేరని , మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమయ్యారని విమర్శించారు. పట్టణంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని , ముందుగా స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. బిజెపిపై దేశ ప్రధానిపై మరొకసారి విమర్శలు చేస్తే సహించేది లేదని , ఇలాగే ఆయన విమర్శలు చేస్తే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకోవడానికి కూడా తాము వెనకాడబోమని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్ , పట్టణ ఉపాధ్యక్షులు బందరపు మల్లేష్ గౌడ్, యాదగిరిగుట్ట మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం , బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గోద బుచ్చిబాబు, కిసాన్ మోర్చా అధ్యక్షులు చెడుగు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు రంగాసత్యం, నల్ల వెంకటరెడ్డి బెల్దే అశోక్ , తాళ్ల భాస్కర్ రెడ్డి, పలుకుల సురేష్ , వాల్మీకి , అజయ్, ఆకుల దేవా , శివరాత్రి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ బడ్జెట్..

## కాంగ్రెస్ నేత ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 19:**



ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో పేద వర్గం ల సంక్షేమ అభివృద్ధి కి పెద్ద పిటా వేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్. బుధవారం అయన బడ్జెట్ పై మాట్లాడుతూ 3,04,965 కోట్ల రూపాయల తో ప్రవేశ పెట్టిన 2025-26 రాష్ట్ర బడ్జెట్ లో సుమారు లక్ష 28 వేల కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన . 6 గ్యారంటీ ల అమలు కోసం ఖర్చు చేయనుండగా, సామాజిక సంక్షేమం పేద ప్రజల అభివృద్ధి కోసం కేటాయించిదని అన్నారు. ఇది ప్రజా రంజాకమైన బడ్జెట్ అని అన్నారు. సంక్షేమం తో పాటు అభివృద్ధి ని సమాపలలో తీసుకుపోవటానికి సీఎం రేవంత్ రెడ్డి అధ్యర్యంలో ని ప్రజా ప్రభుత్వం ప్రయత్నం చేసిందని చెప్పారు. వ్యవసాయం. విద్యా. వైద్యం. నికి మంచి కేటాయింపులు చేయడం తో పాటు రాజీవ్ యువవికాసా నికి 6వేల కోట్లు కేటాయించి యువత స్వయం ఉపాధి కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని తెలిపారు.

# మునిపంపుల కాంప్లెక్స్ హైస్కూల్ లో ఘనంగా వీడ్కోలు సమావేశం

- పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లు, కంపాస్ బాక్స్, పెన్నులు బహూకరణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19**

గ్రామం మునిపంపుల కాంప్లెక్స్ హైస్కూల్ లో 2024-25 పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 21మంది పదవ తరగతి విద్యార్థులకు మునిపంపుల సేవా భారతి యూత్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ వారిచే ప్యాడ్ , కంపాస్ బాక్సల , రెండు పెన్నులు చొప్పున అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, సేవాభారతి యూత్ క్లబ్ ప్రధాన బాధ్యులు మన్నె పద్మారెడ్డి లు మాట్లాడుతూ, ఇప్పటి వరకు కష్టపడి చదివిన విద్యార్థులు తమ చదువుకు సఫలత చేకూర్చేలా ప్రశాంతంగా ఆలోచించి పరీక్షలు రాయాలని, మంచి మార్కులు పొంది తమ గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని, భవిష్యత్తులోనూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆకాంక్షించారు. అనంతరం విద్యారులు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఏ ఏ పిసి చైర్మెన్ ధనమ్మ, న్యాయవాది యాదాసు యాదయ్య ,మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత, సేవాభారతి సభ్యులు శ్యాం సుందర్, ప్రభాకరా చారి, రామలక్ష్మయ్య , కట్టయాదయ్య ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, తిరుమల రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్,రేవతి, మంజుల, త్రివేణి ప్రసాద్, సరోజ, శ్రీశైలం, రమాదేవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే వర్గీకరణ చట్టం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 19 :**

పట్టణ బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటమే వర్గీకరణ చట్టం వచ్చిందని మండల కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ దేశంలో మొత్తం తిరిగి జాతిని చైతన్య పరుస్తూ అన్ని పార్టీల మద్దతును కూడగట్టిన, పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ చట్టం అమలుకు అసెంబ్లీలో ఆమోదం పొందింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ సీనియర్ నాయకులు బోయ దేవేందర్, మాజీ సర్పంచ్ లు ఉదరి నరసింహ, అల్మాస్పేట కృష్ణయ్య, గుడ్డేటి యాదయ్య, ఊదరి వెంకటేష్, పస్తం గంగా రాములు, చింతల సాయిలు, దొనకొండ కృష్ణ, ఎర్ర గౌతం, శంకర్, బొడ్డు గణేష్, బోదుల లింగస్వామి, ఊదరి శ్రీనివాస్, బోయ సంపత్, తురిపింటి వంశీ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సాంబశివరావుకు కృతజ్ఞతలు

**సిపిఐ జిల్లా నాయకులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులురెబ్బాసు రాములు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19**



తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో, తమ విరోచక పోరాటం రాష్ట్రవ్యాప్తంగా చాలా ఉంది. అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు రెబ్బాసు రాములు తెలిపినారు.నేడు అసెంబ్లీ సమావేశాల్లో, భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, అసెంబ్లీ సాక్షిగా కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివ రావు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం చాలా గొప్ప విషయమని, కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, భాగంగా ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చి, వారికి 250 చదరపు గజాల స్థలము 25వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, పత్రికా ప్రకటనలో తెలిపినారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి


- తల్లిదండ్రుల కలలు కన్న ఆశలు నెరవేర్చాలి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19**

గ్రామం కక్కరేణి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశము పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు హన్మంతు రావు పాల్గొని మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు వెళ్లే అవకాశం ఉందని, మీరు ప్రయోజకులై వివిధ రంగాల్లో ముందుకు రాణించి విధంగా తల్లిదండ్రులు కలలుగన్న ఆశలు నెరవేర్చాలని... క్రమశిక్షణతో సమాజంలో మంచి గౌరవం పొందే విధంగా పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం రామన్నపేట లైన్స్ క్లబ్ వారు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్లు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ చిల్ల ప్రభావతి రామకృష్ణ, ప్రైమరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిడి ఉపేందర్ జి , ఉపాధ్యాయులు రాజన్ బాబు , భద్రయ్య , శేఖర్ రెడ్డి , శ్రీనివాసరావు , జ్యోతి , సామజిక కార్యకర్త వేముల సైదులు , తదితరుల పాల్గోన్నారు.

# చేనేత సహకార సంఘం వార్షిక సమావేశం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 19 :**

చౌటుప్పల్ పట్టణంలో బుధవారం రోజున ఎన్ చ్ డి సి వర్క్ షెడ్ ఆవరణలో సంఘ 49 వ వార్షిక, 63 వ సాధారణ మహాసభ పర్సన్ ఇన్చార్జి కందకట్ల బిక్షపతి అధ్యక్షతన సమావేశం జరిగినది సంఘ 2023 - 24 సంవత్సరం ఆడిట్ బ్యాలెన్స్ షీట్ సంఘ మేనేజర్ ఆర్ శ్రీరాములు చదివి వినిపించగా సంఘ సభ్యులు ఆమోదించారు 2024 - 25 సంవత్సర సంఘ జమా ఖర్చులు, వ్యాపార లాభనష్టాల నివేదికను చదివినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నరసింహ, బడుగు మాణిక్యం, గుర్రం రవీందర్, గోశిక చక్రపాణి, బక్క నరసింహ, పాలకవర్గం సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అందోల్ మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చ్ 19 :**



మండలంలోని మల్కాపురం గ్రామంలో బుధవారం రోజున ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండీల నందు భక్తుల ద్వారా వచ్చిన కానుకలను విప్పి లెక్కించగా 115 రోజులకు గాను 13,76, 523 రూపాయలు వచ్చినట్లు దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటలక్ష్మి భువనగిరి డివిజన్ పరిశీలకురాలు, దేవస్థాన చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి ధర్మకర్తలు బుర్ర స్వామి గౌడ్, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, అత్తాపురం అంజిరెడ్డి, గుండ్ల అశోక్, చిట్టంపల్లి జంగయ్య, రమేష్, పరమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# శాలిని సులే వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 19**

సంస్థాన్ నారాయణపురం మండలం కీర్తిశేషులు శ్రీమతి సిలివేరు శాలిని సులే వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సిలువేరు సైదులు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలు వాక్య తండా, కడప గండి తండా, డాకు తండా మరియు లచ్చమ్మ గూడెం గ్రామాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగినది. అదేవిధంగా సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు సిలివేరు సైదులు, హెచ్ఎఫ్ ఎస్ చౌటుప్పల్ బ్రాంచ్ మేనేజర్ బద్దుల మురళి యాదవ్, ఏస్ సురేష్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని

- **అభినందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19**

మండలంలోని జనంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని, అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో, జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు. . ఈ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీ లక్ష్మీ చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శ్రీ లక్ష్మీ చందన తల్లిదండ్రులు వెలుగు చంద్ర శేఖర్, లింగమని గ్రామం ఎలికట్టే ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే, జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు . ఎంపికైన విద్యార్థినిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి , రామిని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ లు కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

# పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన డి ఈ ఓ, కే సత్యనారాయణ



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19**

ఇంద్రపాల నగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా డీఈఓ కే సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు పాఠశాలలోని వివిధ తరగతి గదులను మరియు వంటశాలను తనిఖీ చేశారు. మరియు 10వ తరగతి విద్యార్థుల కు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసం అనేక సలహాలు ఇచ్చారు. మరియు 21 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల కొరకు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు హాల్ టికెట్లు మరియు ఇతర సామాగ్రిని ఇతర తన చేతుల మీదుగా అందజేశారు. తదుపరి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల అభివృద్ధి గూర్చి పలు విషయాలను చర్చించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ముందస్తుగా పదవ తరగతి సిలబస్ ను ప్రారంభించాలని సూచనలు చేశారు. అనంతరము పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులచే గ్రూప్ ఫోటోను దిగారు. కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే వైద్య బృందం వారు తెచ్చిన కళ్లజోళ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డి ఈ ఓ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శేఖర్ సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ నిర్మల, మేరి , అల్వాల్ రెడ్డి, కే ,శ్రీనివాస్ రెడ్డి , అశోక్ , మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

- **యాదాద్రి భువనగిరి జిల్లా డిఇఓ కే.సత్యనారాయణ**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 19**

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ గర్ల్స్ ఉన్నత పాఠశాలలో ,విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 100% ఉత్తీర్ణత విద్యార్థులు సాధించాలని నేటి బాలలే రేపటి పౌరులనీ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల యొక్క నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలని ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులు వారు గత సంవత్సరం నుంచి ప్రిపేర్ అవుతున్న ప్రతి అంశాన్ని పరీక్షల్లో రాసి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి (ఎంఈఓ) టీచర్స్ సృజన రహీమున్నీసా, లక్ష్మీ, సామ్రాజ్యం, మంగ ,రాణి తదితరులు పాల్గొన్నారు.

# రాచాలపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **వనపర్తి జిల్లా ఎస్పి రావుల గిరిధర్ గారికి బీసీ పొలిటికల్ జెఎసి ఫిర్యాదు**
- **సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తాం**
- **వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ**

**వనపర్తి వెలుతురు మార్చి 19:**

బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారిపై తప్పుడు కథనాలు రాసి వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తున్న వారిపై మరియు గ్రూపు అడ్మిన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గారిని ఆయన కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ మీడియాతో మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారు గత 15 ఏళ్లుగా బీసీ ఉద్యమంతో పాటు అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. 2010 లో ప్రభుత్వ టీచర్లకు అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష, 2012 లో బీసీ సబ్ ప్లాన్ అమలుకై మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆమరణ దీక్ష చేపట్టడం, 2019 లో కేజిబివి పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని నిరవదిక దీక్ష చేపట్టడం, 2022 లో ఉచిత విద్య, వైద్యం అందించాలని



కోరుతూ దేవరకద్ర నియోజకవర్గంలో 21 రోజులపాటు 300 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టడం, కానాయపల్లి శంకర సముద్రం రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని కొత్తకోటలో ఆమరణ దీక్ష చేపట్టడం, కానాయపల్లి నుండి వనపర్తి వరకు పాదయాత్ర చేయడం చేయడం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అదేవిధంగా స్నేహా చికెన్ పరిశ్రమ అక్రమాలపై ఢిల్లీ జాతీయ మానవ హక్కుల కమిషన్లో ఫిర్యాదు చేయడం, ఎక్సైజ్, సివిల్ సప్లయ్, బీసీ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అధికారుల అవినీతిపై మరియు పెబ్బేరు మార్కెట్ యార్డు గోదాం అగ్నిప్రమాద నిందితులను పట్టుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం వంటి అనేక అంశాలపై నిరంతరం స్పందిస్తూ పోరాటం చేస్తున్నారన్నారు. తాజాగా ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో మార్చి 9 న మదనాపూర్ నుంచి మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టారన్నారు. మార్చి 11 న పెబ్బేరులో మార్నింగ్ వాక్ చేస్తున్న సందర్భంగా స్థానిక ప్రజలు పెబ్బేరు ఎస్సై అరాచకాలను రాచాల దృష్టికి తీసుకువస్తే వాటిపై బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో మార్చి 12 న డీజీపీకి ఫిర్యాదు చేశామన్నారు. ఇది మనసులో పెట్టుకుని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి పట్టణానికి చెందిన నర్సింహారెడ్డితో ఉద్దేశపూర్వకంగా ఫిర్యాదు తీసుకుని మార్చి 15 న 11 మందిపై అక్రమంగా క్రిమినల్ కేసులు నమోదు చేశారన్నారు. ఇదే సందర్భంలో రాచాల యుగంధర్ గౌడ్ గారిపై కొద్దిమంది తప్పుడు కథనాలు రాసి వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తున్నారన్నారు కావున రాచాల యుగంధర్ గౌడ్ గారి పరువుకు నష్టం కలిగించే విధంగా తప్పుడు కథనాలు రాసి వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తున్న వారిపై మరియు గ్రూపు అడ్మిన్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరామన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసిన ఏ ఒక్కరినీ కూడా వదిలిపెట్టబోమని, తమ పరువుకు భంగం కలిగించిన వారిపై కోర్టులో పరువు నష్టం దావా వేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఎంఎస్ ఎం ఈ ద్వారా అధికంగా రుణాలను అందించాలి : కలెక్టర్

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 19:**

రంగారెడ్డి జిల్లాలో చిన్న వ్యాపారులు, మధ్యతరహా పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున వాటిని ప్రోత్సహించేందుకుగాను సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా సంస్థలు (MSME) ద్వారా అధికంగా రుణాలను అందించాలని వివిధ బ్యాంక్అధికారులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించికేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, వచ్చే రానున్న సీజన్ లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగాకలెక్టర్ సమీక్షించారు. పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని తెలిపారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగారుణాలుఅందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని, క్రమం




తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖలతో సమన్వయముచేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని అన్నారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధితఅధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దనిసూచించారు. అదే విధంగా SHG గ్రూపుల యునిట్ల గ్రౌండింగ్ లో జాప్యంజరుగుతుందని తెలుపగ, దానిపై కలెక్టర్ స్పందిస్తూ వెంటనే పనులు వేగవంతం చేయాలని సూచించారు. విద్యారుణాలు, గృహానిర్మాణాల రుణాలు తక్కువగా ఇచ్చిన బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. మెప్మా ద్వారా స్వయం ఉపాధి కల్పించే పథకాలను, బ్యాంక్ లింకేజీ రుణాలను కూడాత్వరితగతిన గ్రౌండ్ అయ్యే విధంగా చూడాలని బ్యాంకర్లకు తెలిపారు. తదుపరి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ శ్రీదేవి మాట్లాడుతూ ఆర్బీ ఐ గైడ్ లైన్స్ ఆధారంగా అన్నీ బ్యాంకులు తమ పరిధిలో పంట రుణాలను అధికంగా ఇవ్వడంతోపాటు మనీ లెండర్ల వద్ద రైతులు రుణాలు తీసుకున్నట్లయితే వారికిబ్యాంక్ రుణాలు అందించి మనీ లెండర్ల నుండి వారిని కాపాడాలని తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ కుసుమ, నాబార్డు ఏజీఎం, వ్యవసాయశాఖ అధికారి నర్సింహ రావు, జిల్లా పరిశ్రమల మేనేజర్ శ్రీలత, మెప్మా పీ.డీమల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు,

# ప్రజలకు అందుబాటులో సాండ్ బజార్ల ఏర్పాటు

*: టీజీ ఎండీసీ చైర్మన్ అనిల్ కుమార్*

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 19:**

రంగారెడ్డి జిల్లాసామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నగరం చుట్టూ ప్రతి 30 కిలో మీటర్లకు ఒక సాండ్ బజారును ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మినరల్డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావతారితెలిపారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్కుమార్ ఏరావతారి, రాష్ట్ర గనులు భూగర్భ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీశ్రీధర్, డైరెక్టర్ శశాంకలతో కలిసి రాజేందర్ నగర్ నియోజకవర్గం వట్టినాగుల పల్లిలో సాండ్ బజార్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ అనిల్ కుమార్ ఏరావతారి మాట్లాడుతూ దళారులు వారి ఇష్టానుసారం రేట్లు పెంచుతూ మోసాలకు పాల్పడుతున్నారని దీనిని గమనించిన ప్రభుత్వం సన్నా ఇసుకకు రూ.1800/-లకు అదే విధంగా దొడ్డు ఇసుకకురూ.1600/-లకు చొప్పున ఆన్లైన్లో బుక్ చేసినట్లయితే వారికి ఇసుక పంపడంజరుగుతుందని తెలిపారు. ఇక్కడ నుండి తీసుకెళ్ళే రవాణా చార్జి అదనంగాఉంటుందని తెలియజేశారు. ఈ ఇసుక 365 రోజులు వినియోగదారులకు



అందుబాటులోఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్ మాట్లాడుతూ గృహనిర్మాణాలు చేసుకునే ప్రజలకు అతితక్కువధరలకు అందుబాటులోకి తేవాలనేఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ ధరలను నిర్ణయించిందని ఆయన అన్నారు. ఇష్టానుసారంగా రేట్లు పెంచుతూ ప్రజలకు ఇసుకను అందుబాటులో లేకుండా ఎక్కువధరకు అమ్మడాన్ని అరికట్టుటకు ప్రభుత్వం ధర నిర్ణయించిందని అన్నారు. TGMDC ద్వారా హైదరాబాద్ నగరానికి మూడు ప్రాంతాల్లో సాండ్ బజార్లనుఏర్పాటు చేయడంతోపాటు నగరం చుట్టూ ప్రతి 30 కిలోమీటర్లకు ఒక సాండ్ బజారునుఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ప్రక్రియ ద్వారా దళారి వ్యవస్థ ఉండదని సరసమైన ధరలకే ప్రజలకు ఇసుక లభిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర గనులు భూగర్భ శాఖ డైరెక్టర్ శశాంక మాట్లాడుతూ ఇసుక అనేది ఈరోజుల్లో నిత్యావసర వస్తువులాగా నగరంలో ఎక్కువగా ఉపయోగంలో ఉన్నందునప్రభుత్వం దీన్ని గమనించి నగరం చుట్టుపక్కల సాండ్ బజారును ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన ఇసుకను తక్కువ ధరలకే ఇచ్చేందుకు ఈ సాండ్ బజార్లనునెలకొల్పడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎండీసీ ఎండి సుశీల్ కుమార్, ఏ డి మైన్స్ నర్సిరెడ్డి, ఆర్డీఓ వెంకట్ రెడ్డి, బిల్డర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలపై సమావేశం



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెలుతురు మార్చి 19:**

మల్కాజిగిరి మరియు కుత్బుల్లాపూర్ యూనిట్ తెలంగాణా నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ నాయకత్వంలో అల్వాల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs) మరియు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (PHCs) నుంచి హాజరైన ఆరోగ్య శాఖ సిబ్బంది తమ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా అసంవ్యాధుల (PHCs) డేటా ఎంట్రీ మరియు ఇతర నిర్వహణా సమస్యలు సమావేశంలో ప్రస్తావించబడ్డాయి.దసిబ్బంది ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ రిజిస్టర్స్ ద్వారా NCD డేటా ఎంట్రీ ప్రక్రియలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. సంబంధిత అధికారుల నుంచి సరైన ఫార్మాట్లలో డేటా అందకపోవడం, సర్వర్ సమస్యలు తలెత్తడం వంటి సమస్యలతో డేటా ఎంట్రీలో జాప్యాలు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా, సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకాన్ని కోరారు, తద్వారా పనులు వేగంగా, సమర్థవంతంగా పూర్తికావచ్చని అభిప్రాయపడ్డారు. అదనంగా, 40,000కు పైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో సిబ్బంది కొరత సమస్య తీవ్రంగా ఉంది. దీనివల్ల సిబ్బందిపై పని భారాన్ని పెంచడమే కాకుండా, రోగుల సేవల నాణ్యతపై ప్రభావం పడుతోంది. అంతేకాకుండా, సబ్ సెంటర్లలో అవసరమైన స్థలాభావం కారణంగా ప్రత్యక్షీకరణ (వాక్సినేషన్) కార్యక్రమాలు సజావుగా నిర్వహించలేకపోతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే అవసరమైన ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. నర్సింగ్ సర్టిఫికెట్ల పునరుద్ధరణ అంశాన్ని కూడా ప్రస్తావించి, నర్సులు తమ సర్టిఫికెట్లను సకాలంలో రీన్యూ చేసుకునేలా అధికారుల సహకారం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రవి ప్రకాష్ మాట్లాడుతూ, సిబ్బంది వినిపించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని, ఆరోగ్య సిబ్బందికి అనుకూలమైన పని వాతావరణాన్ని అందించేందుకు ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులు బి.భరత్ కుమార్, జిల్లా టీఎన్జీవోస్ సెక్రటరీ, రవిచంద్ర, వైస్ ప్రెసిడెంట్ నసీమ, కుత్బుల్లాపూర్ యూనిట్ ప్రెసిడెంట్,సత్యజ్యోతి, కుత్బుల్లాపూర్ యూనిట్ ట్రెజరర్, వేణుగోపాల్, మల్కాజిగిరి ప్రెసిడెంట్, ఎస్.అరుణ, మల్కాజిగిరి యూనిట్ సెక్రటరీ పాల్గొన్నారు



## అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలేవి: సీపీఎం నేతలు

**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, మార్చి 19:**



పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం , మత్తుగూడ గ్రామ సర్వే నెంబర్లు 122, 126 లో మున్సిపాలిటీ పర్మిషన్ లేకుండా అక్రమంగా భారీ కమర్షియల్ షెడ్లు నిర్మించిన వారిపై చర్యలు తీసుకొని తక్షణమే వాటిని కూల్చివేయాలని పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కి బుధ వారం నాడు ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, తట్టి అన్నారం, మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్ లు మాట్లాడుతూ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో పర్మిషన్ లేకుండా అధికారులు,అనధికారులకు లంచాలు ఇస్తూ యాస్వేచ్ఛగా అక్రమంగా కమర్షియల్ షెడ్లు షాపింగ్ కాంప్లెక్సు నిర్మిస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు,మత్తుగూడలో పెద్ద ఎత్తున భారీ షెడ్లు గత సంవత్సర కాలంగా నిర్మిస్తున్న, అధికారులు, అప్పుడప్పుడు పనులు ఆపినట్టు చేస్తూ రావడం వల్ల గత రెండు నెలల నుండి షెడ్ నిర్మాణం చేసేంతవరకు అధికారుల నుండి ఎటువంటి చలనం లేదని అన్నారు. మున్సిపాలిటీకి రావలసిన ఆదాయం భారీగా గండి కొడుతూ అధికారులు అనధికారులు జేబులు నింపు కుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన , నిరసన పోరాటాలు చేస్తామని ప్రభాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోనాయకులు సుక్క రవికుమార్ ,ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్ని మున్సిపల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.

## హయత్ నగర్ ప్రభత్వ హాస్పిటల్ ను సందర్శించిన వైద్యాధికారులు

**వెలుతురు, హయత్ నగర్, మార్చి 19:**



రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ ను వైద్యాధికారులు బుధ వారం నాడు తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వైద్య అధికారులు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు,అలాగే ఆసుపత్రిలో ఉన్న సమస్యల తో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు, అయితే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉమా స్థానిక ఆసుపత్రిలో ఉన్న సమస్యల తో పాటు తాము రోగులకు మెరుగైన వైద్యం అందిసున్న విషయాన్ని ఆమె అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు, అలాగే ఆసుపత్రి ఆవరణంలో ఎప్పుడు పరిశుభ్రం గా ఉండే విధంగా చూడాలని సూచించారు.

## విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

- డీఎస్పీ వెంకట్ రెడ్డి





**వెలుతురు నారాయణఖేడ్ మార్చి 19 :**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని మోర్గి మోడల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాటు కాకుండా మంచిగా చదువుకోని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సువర్ణ, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత నాగలిగిద్ద ఎస్ఐ సాయిలు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలి గా స్వప్న శ్రీ

**మెదక్ వెలుతురు మార్చి 19:**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా స్వప్న శ్రీ, ప్రాథమిక ఉన్నత పాఠశాల చెట్ల తిమ్మాయిపల్లి మసాయి పేట్ మండలం ఎన్నికైనట్లు మెదక్ జిల్లా మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వరూప రాణి, సుజాత తెలిపారు. ఈ సందర్భంగా స్వప్న శ్రీ మాట్లాడుతూ జిల్లా లో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## సిద్దిపేట జిల్లాలో పదవ తరగతి పరీక్షలు జరుగు 79 కేంద్రాల వద్ద

- 163 బిఎన్ ఎస్ ఎస్, 2023 సెక్షన్ అమలు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

**సిద్దిపేట వెలుతురు మార్చి 19:**



సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 21-03-2025 నుండి 4-04-2025 వరకు, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 79 పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ సెక్షన్ విదించనైనది, తేది 21-03-2025 నుండి 4-04-2025 వరకు ఉదయం 700 నుండి మధ్యాహ్నం 3:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది కానీ ప్రజలు గుమికూడా వద్దు పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## మరోసారి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ..

**జహీరాబాద్ వెలుతురు మార్చి 19:**



2025 - 2026 సంవత్సర బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చే బడ్జెట్ కాదని జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ...ఈ బడ్జెట్లో తెలంగాణ ప్రజలకు దక్కేది గుండు సున్న అని, ప్రతి రంగానికి ప్రతి వర్గానికి వెన్నుపోటు అని అన్నారు. 6 గ్యారంటీలతోపాటు ఎన్నికల హామీలకు మంగళం అన్ని వర్గాలను మోసం చేసిన బడ్జెట్ ఇది 40% కమిషన్ల కాంగ్రెస్ బడ్జెట్ అని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కాకుండా ఢిల్లీకి మూటలు పంపడం పైననే దృష్టి ప్రజల కష్టాల పైన ధ్యాస లేని బడ్జెట్ ప్రజాధనాన్ని పంచిపెట్టే కుట్ర అని, బడ్జెట్ లో ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ మోసమే అని అన్నారు. ఇది ట్రిలియన్ డాలర్ల అప్పు దిశగా ఉన్న బడ్జెట్ అని అభివర్ణించారు. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి - అంకెలు ఎక్కడ పోయినాయని ప్రశ్నిం చారు. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పోతుందని అన్నారు. ఇది పరిపాలనకు చేతకాని ప్రభుత్వం అని అన్నారు. ఈ బడ్జెట్ లో 6 గ్యారంటీలు గోవిందా, మహిళలకు 2500 గోవిందా,వృద్ధులకు 4000 పింఛన్లు గోవిందా, విద్యార్థినిలకు స్కూటీలు గోవిందా అని అన్నారు. ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో ప్రస్తావించలేదని అన్నారు. తులం బంగారం గోవిందా, నిరుద్యోగ భృతి గోవిందా, చేనేతకు మా హయంలో 1200 కోట్ల రూపాయిలు కేటాయిస్తే ఇవాళ్ళ చేనేత కార్మికులకు 300 కోట్లు కేటాయిస్తూ పరిమితం చేశారు. ఆటో కార్మికుల గురించి, గొల్ల కురుమ యాదవ సోదరుల ప్రస్తావన బడ్జెట్ లో లేనే లేదని అన్నారు. ముదిరాజ్ ల ముచ్చట లేదు వైన్స్ షాపులో 25 శాతం రిజర్వేషన్ గౌడన్నలకు ఇస్తామనీ ఎన్నికల్లో హామీ ఇచ్చారు కానీ దాని ప్రస్తావన లేదని అన్నారు. దళిత సోదరులను మోసం చేశారన్నారు. అతి గతి లేని రైతు భరోసా సగం పూర్తి కానీ రైతు రుణ మాఫీ, నిరుద్యోగులకు ఒక్క హామీ ఇవ్వలేదని అన్నారు. ఉద్యోగాలు ఇచ్చింది కెసిఆర్ , కాగితాలు ఇచ్చింది ఈ సన్యాసి ప్రభుత్వమని అన్నారు. విద్యా భరోసా గురించి అసలు బడ్జెట్లో ప్రస్తావన లేదని, గురుకుల పాఠశాలలో పిల్లల చనిపోతే పట్టించుకోలేదని ఆరోపించారు.

## రైతులకు ఫార్మర్ యూనిక్ ఐడి నమోదు తప్పనిసరి

- సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి..



**జహీరాబాద్ వెలుతురు మార్చి 19:**

ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో కూడిన విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయించాలని కేంద్రం ప్రభుత్వం నిర్ణయించిందని స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి తెలిపారు. దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా అందులో సంగారెడ్డి జిల్లాలో మొగుడంపల్లి గ్రామం ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబందించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ తయారు చేయబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసందానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్దిదారుల తదుపరి విడత లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్ కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. భవిష్యత్ లో పంటల భీమా, పంట రుణాలు, కొనుగోలు కేంద్రాలు తదితర కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ని అమలు జరుగుతుంది అని తెలిపారు. మొగుడంపల్లి గ్రామ రైతులు అందరూ ఈ రిజిస్ట్రీ లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు హసునుద్దీన్, వినోద్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, భూమేష్, సరస్వతి, ఖనీజ్, ఆత్మ బి.టీ. యం చరణ్, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయం అమరవీరులకు అంకితం

- వర్గీకరణ విజేత మందకృష్ణ మాదిగ..
- డప్పోల్ల రమేష్, ప్రముఖ కవి-రచయిత

**జహీరాబాద్ వెలుతురు మార్చి 19:**



ఎమ్మెర్పీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ సమన్వయంలో జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలోఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత



కల్పించిన నేపథ్యంలో జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు అతిథి గృహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాదిగల ఉద్యమ నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, రచయిత వేల గొంతులు లక్షల డప్పులు మహా కళా ప్రదర్శన రాష్ట్ర కో- ఆర్డినేటర్ డప్పోల్ల రమేష్ హాజరయ్యారు. పాలాభిషేకం అనంతరం ఆయన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. మాదిగ అమరవీరుల స్వప్నం వర్గీకరణ. కనుక ఈ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయం అమరవీరులకు అంకితం అని అన్నారు. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించడం హర్షనీయమన్నారు. ముప్పై ఏళ్లుగా ఉద్యమాన్ని నడిపిన అలిసిపోని నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఆయన చెప్పిన మాటను శాసనంగా భావించి నిర్విరామంగా పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేశారు. దండోరా ఉద్యమం ఒక చారిత్రాత్మక విజయాన్ని సాధించిందని అన్నారు. ఈ ఉద్యమాన్ని నడిపి విజయతీరాలకు చేర్చిన మందకృష్ణ మాదిగ వర్తమాన కాలపు సామాజిక పరివర్తకుడిగా, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజేతగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు టింకు, మైఖేల్, రవి కుమార్, నిర్మల్, ప్రభాకర్,సుదీష్, రమేష్, దయానంద్, పద్మారావు, నవీన్ కుమార్, రాయికోటి నర్సింలు, మాచికొడుకు రత్నం, ప్రకాష్ మాదిగలు ఎంఈఎఫ్ నాయకులు రాంచందర్, వరాల్, ప్రవీణ్, సుధాకర్, శివకుమార్, జయరాజ్, మోజెస్, మోహన్ మాదిగలు మరియు నాయకులు సురేష్, రాజు, మధు, శివప్ప, జాన్, శ్రీనివాస్, సంగన్న, పెంటన్న, పక్షిరాజు, పవన్, రవి, సురేష్, జైపాల్, ప్రణయ్, ప్రిన్సీ, షాలేమ్, మనోజ్, సంపత్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## రావి ఆకుపై వినూత్న చిత్రంతో సునీత విలియమ్స్ కు స్వాగతం

**దివి నుండి భువికి ...సేఫ్ గా ల్యాండ్ అయిన సునీతా విలియమ్స్**

*ధీర నారి సునీత*

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 19.**



గుండు శివ కుమార్ లీఫ్ ఆర్టిస్ట్ నారాయణఖేడ్.



సంగారెడ్డి జిల్లా అంతరిక్షం నుండి భూమిపైకి వచ్చిన సందర్భంగా వారికి స్వాగతం పలుకుతూ... వినూత్నంగా రావి ఆకుపై సునీతా విలియమ్స్ చిత్రాన్ని ఆకుపై మలిచి వినూత్నంగా స్వాగతం తెలియజేస్తూ... పసి పాప తొమ్మిది నెలలు తల్లి గర్భంలో ఉండి ఎలా బయట పడుతుందో సునీతా విలియమ్స్ 9నెలల తర్వాత భూమిని చేరుకుంది ... చాలా ఆనందంగా ఉంది.

## అమ్మవార్ల దయతో గెలిచా.. కరీంనగర్ కు రుణపడి ఉంటా...

- పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి...
- నా విజయం కోసం కృషిచేసిన బిజెపి శ్రేణులు అందరికీ, వివిధ క్షేత్రాల బాధ్యులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు...
- బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి....





**కరీంనగర్ వెలుతురు మార్చి 19:**

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని, కరీంనగర్ కు రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు , పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చుడానికి తగిన కార్యాచరణ తో ముందు కొనసాగుతానని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజమాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓయూలో ఉద్రిక్తత

**సికింద్రాబాద్ వెలుతురు మార్చి 19:**

ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్తత వాతావరణ చోటుచేసుకుంది. ఓయూలో ఎటువంటి ధర్నాలు, నిరసనలు తెలియజేయెద్దంటూ ఓయూ అధికారులు ఇచ్చిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు ఓయూలోని ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఓయూ అధికారులు ఇచ్చిన సర్కిల్ తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నిరసన వ్యక్తం చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి అంబర్ పేట్ పోలీసు స్టేషన్ కు తరలించారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం

- రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్

**పఠాన్ చెరువు వెలుతురు మార్చి 19:**





తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పటాన్‌చెరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు. ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ గారి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాట శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# గ్రామీణ రోడ్లకు టోల్‌చార్జీలు..?

**హైదరాబాద్, మార్చి19( వెలుతురు):**

హైవేలపై ప్రయాణించేటప్పుడు వసూలు చేసే టోల్ ఛార్జీని.. ఇక నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ అన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మోడల్లో 40 శాతం ప్రభుత్వ నిధులతో, 60 శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్‌లో 2028 వరకు 17 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను సుమారు రూ. 28 వేల కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్ల మేర పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వీటిలో 55 కి.మీ. పొడవు కలిగిన రహదారులు, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి వీలుగా, ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండేలా రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైపోయిన రహదారుల మరమ్మతులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- కమిషనర్ ఏవీ రంగనాథ్



**హైదరాబాద్, మార్చి19( వెలుతురు):**

హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.

# అమరావతికి అంతర్జాతీయ సంస్థల రుణాలు

- రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుంది
- శాసనమండలిలో స్పష్టం చేసిన మంత్రి నారాయణ



**అమరావతి, మార్చి19( వెలుతురు):**

అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ 15000 కోట్లు రుణం ఇస్తున్నాయని, రాజధాని అమరావతికి కేంద్ర సాయంపై శాసనమండలిలో మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. ఈ రుణంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు.. ఈ నిధుల్లో గ్రాంట్ ఎంత... రుణం ఎంత అనేది చర్చించి చెబుతాం అన్నారు. హడ్కో ద్వారా 11 వేల కోట్లు రుణం తీసుకుంటున్నాం. జర్మన్ బ్యాంక్ ఒక 5000 కోట్లు లోన్ ఇస్తుంది. మొత్తం 31 వేల కోట్లు అమరావతికి వివిధ రూపాల్లో వస్తున్నాయని వెల్లడించారు. అమరావతికి రైల్వే ప్రాజెక్ట్ ఖర్చు కేంద్రమే భరిస్తుందన్నారు.. ఇక, అమరావతి రైల్వే ప్రాజెక్ట్ కు అవసరమైన భూమిని ఎలా సేకరించాలనే దానిపై చర్చిస్తున్నాం. అమరావతి డిజైన్ చేసినప్పుడే స్వయం సమృద్ధిగా డిజైన్ చేశారని తెలిపారు.. ప్రస్తుతం పనులు ప్రారంభించడానికి బడ్జెట్ లో 6000 కోట్లు– కేటాయించామని మంత్రి నారాయణ తెలిపారు.. ప్రజలు టాక్స్‌ల రూపంలో చెల్లించిన డబ్బులు అమరావతికి వాడకూడదనేది సీఎం నారా చంద్రబాబు నాయుడు చాలా క్లియర్ గా చెప్పారని పేర్కొన్నారు.. రాజధాని కోసం తీసుకున్న రుణాలను అమరావతి పూర్తయిన తర్వాత అక్కడి భూములతో రీ పేమెంట్ చేస్తాం అన్నారు నారాయణ.. బ్యాంకుల ద్వారా డబ్బులు రావడానికి లేట్ అవుతుందని.. దీంతో, ఈ బడ్జెట్‌లో కేటాయించిన 6000 కోట్లతో పనులు ప్రారంభిస్తాం అని తెలిపారు.. అయితే, రుణాల ద్వారా డబ్బులు వచ్చిన తర్వాత బడ్జెట్ డబ్బులు క్లియర్ చేయనున్నట్టు– శాసనమండలిలలో మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.

# బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

**హైదరాబాద్, మార్చి19( వెలుతురు):**

తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు– అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు. ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కాగా, గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# బీసీ ఉచ్చులో బీజేపీ ఇరుక్కుంటుందా..?

**హైదరాబాద్, మార్చి19( వెలుతురు):**

బీసీ రిజర్వేషన్ బిల్లు శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇక బీసీ రిజర్వేషన్లు పెరగనున్నాయి. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు సంబంధింత బిల్లులకు చట్ట సభలు ఆమోద ముద్ర వేశాయి. అంటే ఇక నుంచి విద్యా సంస్థల్లో, ప్రభుత్వ నియామకాల్లో, అదే రీతిలో పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పోరేషన్ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల ఫలాలు బీసీలకు దక్కనున్నాయి. ఇంతటితో పని పూర్తి అయినట్లు కాలేదు. కేవలం రాష్ట్ర ప్రభుత్వంలోని చట్ట సభలు బిల్లుకు ఆమోద తెలిపి కేంద్రానికి పంపనుంది.దేశంలో రిజర్వేషన్ల పెంచాలన్నా, తగ్గించాలన్నా, ఆయా కులాల జాబితాను మార్చాలన్నా రాష్ట్రాలకు అధికారం లేదు. ఈ అంశం కేంద్ర జాబితాలోది. కేంద్రమే నిర్ణయం తీసుకోవాలి. ఇక చట్ట సభల ఆమోదం పొందిన ఈ రిజర్వేషన్ల పెంపు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఆ బిల్లును పార్లమెంట్ మూడింట రెండు వంతుల మెజార్టీతో ఆమోదించాలి. ఎందుకంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. అలా మించితే రాజ్యాంగ సవరణ చేసి షెడ్యూల్ –9లో చేర్చాలి. ఈ రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్ పెంచి ఇస్తే ప్రస్తుతం ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 10 శాతం కలుపుకుంటే మొత్తం 67 శాతానికి చేరుకుంటుంది. ఇది సుప్రీం కోర్టు తీర్పులకు వ్యతిరేకం. అలా సవరణ చేయాలంటే అందుకు సరైన కారణాలు వెల్లడించారు. అందుకు తగిన గణాంక సమాచారం అందుబాటులో ఉంటే అప్పుడు తగిన కారణాలతో రిజర్వేషన్లు 50 శాతం కంటే ఎక్కువగా పెంచుకోవచ్చని



సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. ఈ కారణలతోనే రేవంత్ సర్కార్ బీసీ కమిషన్ ఏర్పాటు చేసి లీగల్‌గా ఎదుర్కునే రీతిలో పటిష్టంగానే బీసీ గణన చేపట్టింది. సమగ్ర కుటుంబ సర్వే తర్వాతనే బీసీ లెక్కలను తెల్చి చెప్పింది. ఆ తర్వాత చట్టసభల్లో ఈ బిల్లులకు ఆమోద ముద్ర పడింది. ఇక ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బంతి కేంద్రం కోర్టులో పడేసింది. పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మద్దతు ఇస్తే రాజ్యాంగ సవరణ వీలవుతుంది. అప్పుడే రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయి.కాంగ్రెస్ అధికారంలోకి రాక ముందే బీసీ గణన చేపడతామని చెప్పింది. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ముఖ్యనేత రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో ఇదే ప్రస్తావించారు. అందుకు అనుగుణంగా రేవంత్ సర్కార్ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపింది. అయితే దేశవ్యాప్త కులగణన విషయంలో మోదీ సర్కార్ సానుకూలంగా స్పందిస్తుందా అన్నది వేచి చూడాలి. ఎందుకంటే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీసీలంతా ఐక్యంగా ఉండాలని, బీసీ లెక్కలు అవసరం లేదన్న రీతిలో మోదీ నర్మగర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంపు బిల్లుకు ఆమోద ముద్ర వేస్తే అది కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా ఓ అస్త్రంగా మారనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ను గెలిపించినందుకు మేం బీసీలకు మేలు చేసేలా రిజర్వేషన్లు పెంచామని, పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది చేసి చూపించామని చెప్పుకునే పరిస్థితి ఉంటుంది. అలా బీసీ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశం లేకపోలేదు. ఇలా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉండేలా మోదీ సర్కార్ తెలంగాణ బీసీ రిజర్వేష్ల పెంపు బిల్లుకు సానుకూలంగా స్పందిస్తుందా లేదా చూడాలి.తెలంగాణ బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుకూలంగా ఎన్డీఏ ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తే తేనె తుట్ట కదిపినట్లే. ఇదే రీతిలో అన్ని రాష్ట్రాల నుంచి రిజర్వేషన్ల పెంచాలన్న డిమాండ్లు వస్తాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల నుంచి ఈ సమస్య ఎదురుకావచ్చు. ఒక వేళ ఈ రిజర్వేషన్ల బిల్లుపై ఎలాంటి చర్చ లేకుండా పక్కన పెడితే బీసీ వ్యతిరేక పార్టీగా బీజేపికి తెలంగాణలోను, దేశవ్యాప్తంగా ముద్రపడే అవకాశం ఉంటుంది. ఇలాంటి డిమాండ్లే ఏపీ నుంచి, ఇతర ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చే అవకాశం ఉంది. వారిని కాదని కేంద్రంలో బలహీనంగా ఉన్న బీజేపీ పార్టీ నిర్లయం తీసుకోలేని పరిస్థితి. ఒక వేళ తీసుకుంటే ఆ సక్సెస్ తన ఖాతాలో పడుతుందా లేక మొదటి నుంచి బీసీ రాగం వినిపించిన కాంగ్రెస్ ఖాతాలో పడుతుందా అన్న డైలమా కమలనాథుల్లో లేకపోలేదు. రానున్న రోజుల్లో ఈ బీసీ ఉచ్చు నుంచి బీజేపీ ఎలా తప్పుకుంటుందో వేచి చూడాలి. అయితే తెలంగాణలోని రాజకీయ పార్టీలను తీసుకుని ప్రధానికి కలవాలని ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ రిజర్వేషన్ల బిల్లు ఎందాక ముందుకు సాగి ఆచరణలోకి వస్తుందో మాత్రం వేచి చూడాలి.

# భారీగా విస్తరిస్తున్న మహానగరం



**హైదరాబాద్, మార్చి19( వెలుతురు):**

హైదరాబాద్ మహానగర విస్తరణపై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ)ని నిర్మిస్తున్నారు. దాదాపు 30 వేల ఎకరాల్లో అత్యాధునిక సౌకర్యాలతో, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఫ్యూచర్ సిటీని నిర్మించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. ఇందులో భాగంగా.. హెచ్‌ఎండీఏ తరహాలో ఫ్యూచర్సిటీ అభివృద్ధి కోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసింది. దీనికి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు మధ్య మ్నొత్తం 56 గ్రామాలతో ఈ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నారు.అయితే ఈ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను పక్కా మాస్టర్ ప్లాన్ ప్రకారం అద్భుతంగా డెవలప్ చేయనున్నారు. ప్రస్తుతం %ఖీజణూ% పరిధిలోకి 56 గ్రామాలను తీసుకున్నారు. గతంలో ఇందులోని కొన్ని గ్రామాలు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉండగా.. తాజాగా ఎఫ్‌సీడీఏ పరిధిలో కలిపారు. ఔటర్ రింగ్రోడ్ అవతల, శ్రీశైలం నేషనల్ హైవే, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు గ్రామాలను సైతం దీని పరిధిలోకి తీసుకొచ్చారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు సైతం ఎఫ్‌సీడీఏ పరిధిలో చేర్చారు.ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా.. మీర్‌ఖాన్ పేట గ్రామంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్ నిర్మిస్తున్నారు. దీంతో పాటుగా.. అథారిటీ పరిధిలోని పలు హబ్లను కలిపి 12 జోన్లుగా విస్తరించే ఛాన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ క్లస్టర్లు, ఎకనామిక్ జోన్లు అభివృద్ధి చేయనున్నారు. అథారిటీ పరిధిలోనే కాంప్రహెన్సివల్ మాస్టర్ప్లాన్తో పాటు అన్ని ప్రాంతాలకు మల్టీ మోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ సైతం కల్పించనున్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో కొత్తగా రేడియల్ రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా అవకాశం కల్పించనున్నారు. ఫ్యూచర్ సిటీ మెట్రోపై ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి.

1.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలను ప్లాన్ ప్రకారం డెవలప్చేయనున్నారు. దీంతో ఏయే ప్రాంతాలు ఇందులో కలుస్తాయన్న అంశంపై అంతా ఆసక్తి నెలకొన్నది.

2.ఎఫ్సీడీఏ పరిధిలోకి ఇప్పటికే హెచ్‌ఎండీఏలోని 56 రెవెన్యూ గ్రామాలను కలపగా.. ఔటర్ రింగ్ రోడ్ అవతల, శ్రీశైలం జాతీయ రహదారి, నాగార్జున సాగర్ స్టేట్ హైవేల పరిధిలోని పలు ప్రాంతాలను కూడా తీసుకువచ్చారు.

3.రాజీవ్గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పరిధిలోని శంషాబాద్, దాని పరిసర ప్రాంతాలు కూడా ఫ్యూచర్ సిటీలో వచ్చి చేరాయి. ఈ ప్రాంతంలోనే తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో ఎకనామిక్ జోన్, ఇండస్ట్రియల్ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు.

4.ఈ అథారిటీ పరిధిలో కాంప్రహెన్సివల్ మాస్టర్ ప్లాన్ తో పాటు.. మల్టీమోడల్ కనెక్టివిటీ, మోడరన్ అర్బన్ ఎమినిటీస్ కల్పించనున్నారు. భవిష్యత్లో ఈ ప్రాంతంలో రేడియల్రోడ్లు, మెట్రోరైల్ కనెక్టివిటీని కూడా కల్పించనున్నారు.

5.ఫ్యూచర్ సిటీ అథారిటీ పరిధిలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ అండ్ ఎడ్యుకేషన్ హబ్లతో కలిపి.. 12 జోన్లుగా విస్తరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

6.ఈ నగరాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిని ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దాలని యోచిస్తోంది. హైదరాబాద్ నగరం విస్తరణ కూడా ఎక్కువగా అటువైపే ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

7.శంషాబాద్ విమానాశ్రయం నుండి ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.హెచ్‌ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రోరైలు విస్తరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

8.ఈ నగరం అభివృద్ధి చెందడంతో హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. నగరంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణ రూపురేఖలు మారిపోనున్నాయి.

# ఒక్కొక్కరిని దాటుకుంటూ వచ్చేశారే...

## రేవంత్ స్టైలే వేరు

**హైదరాబాద్, మార్చి19( వెలుతురు):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాల్లో తనకు తిరుగు లేకుండా చేసుకుంటున్నట్లే కనిపిస్తుంది. కనుచూపు మేరలో మరో నేత ఆయనకు పోటీకి వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఉన్న నలుగురైదుగురు సీనియర్ నేతలు సయితం రేవంత్ రెడ్డి ధాటికి తట్టుకోలేకపోతున్నట్లే కనిపిస్తుంది. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో చూసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య పోటీ తీవ్రంగానే ఉంది. సిద్ధరామయ్యను తప్పించి డీకేను ముఖ్యమంత్రిని చేస్తారన్న ప్రచారం అక్కడ జరుగుతుంది. కానీ తెలంగాణలో అలాంటి ప్రచారానికి కూడా తావులేకుండా గ్రౌండ్ వర్క్ ను ముందుగానే రేవంత్ చేసుకున్నట్లు కనిపిస్తుంది.రేవంత్ రెడ్డికి సరిసమానంగా పోటీ పడే నేత ఎవరూ కనిపించకుండా చేసుకున్నారు. సీనియర్ నేతలు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వారు ఉన్నా వారికి అధినాయకత్వం వద్ద ముఖ్యమంత్రి పదవిని చేపట్టేంత స్థాయిలేదన్న రీతిలో ఇప్పటికే కలరింగ్ వచ్చేసింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి రెండుసార్లు పీసీసీ చీఫ్ గా పనిచేసినా పార్టీని అధికారంలోకి తేలేకపోయారు. అది ఆయనకు మైనస్. ఉత్తమ్ కుమార్ రెడ్డికి అధినాయకత్వం వద్ద మంచి మార్కులున్నప్పటికీ నాయకత్వంపై అనేక అనుమానాలున్నాయి. ఆయన సమర్థతపై సందేహాల వల్లనే ఉత్తమ్ కుమార్ రెడ్డి



ముఖ్యమంత్రి పదవి రేసులో లేరన్నది నిజమని చెప్పుకోవాలి. ఇటీవల తాను ముఖ్యమంత్రి పదవి రేసులో లేనని స్వయంగా చెప్పి అందరినీ ఆశ్చర్యపర్చారు.. ఇక మల్లుభట్టి విక్రమార్క కు మంచి మార్కులు ఉన్నప్పటికీ అందరినీ, కలుపుకుని పోయే నేత అయినప్పటికీ, పార్టీని విజయం వైపు నడిపించే శక్తి సామర్థ్యాలు లేవన్నది పార్టీ వర్గాలే అంగీకరిస్తున్న విషయం. ఆయన వ్యక్తిత్వం మంచిదే. అవినీతి ముద్ర లేదు. వివాదరహితుడు. అయితే ప్రజలను ఆకట్టుకునేంత ప్రసంగాలు చేయలేకపోవడం ఆయన బలహీనత. ఆయనకున్నంతలో మధిర నియోజకవర్గం నేతగానే ఎక్కువగా చెలామణి అవుతారు. అంతే తప్ప రాష్ట్ర స్థాయి నేత కాలేరన్నది కాంగ్రెస్ పార్టీ నేతలే అంగీకరిస్తున్న విషయం. అందుకే ఉప ముఖ్యమంత్రిగా ఉన్న మల్లు భట్టి విక్రమార్క పేరు కూడా రేవంత్ రెడ్డికి సరిసమాన స్థాయిలో లేకపోవడం రేవంత్ కు కలిసి వచ్చినట్లుగానే కనిపిస్తుంది.ఇక కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తొలి నుంచి పార్టీని నమ్ముకున్న నేత. దశాబ్దాల నుంచి పార్టీలోనే కొనసాగుతుండటం ఆయనకున్న ప్రత్యేకత. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన పార్టీ జెండాను వదిలిపెట్టలేదు. అయితే కోమటిరెడ్డి దూకుడు మనస్తత్వంతో పాటు ఆయన పదిమందిని ఆకట్టుకునే పరిస్థితి లేదన్నది వాస్తవం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి సయితం స్వయంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదేళ్ల పాటు కొనసాగుతారని చెప్పి సెల్ఫ్ గోల్ వేసుకున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అందుకే ప్రచారం జరుగుతున్నట్లు రేవంత్ రెడ్డి పదవికి ముప్పు ఇప్పట్లో వచ్చే అవకాశం లేదు. క్రౌడ్ పుల్లర్ గా కూడా ఆయనకు పేరుండటం, ఆర్థికంగా, సామాజికంగా బలమైన నేత కావడం అదనపు బలం అని చెప్పక తప్పదు.

## వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు




**జనగామ, మార్చి19( వెలుతురు):**

గత హరితహారంలో నాటిన మొక్కలను కాపాడుకుంటూ వచ్చే హరితహారం కార్యక్రమం కోసం సిద్దంగా ఉండాలని అధికార యంత్రాంగానికి జిల్లా డిఆడిఎ అధికారులు సూచించారు. ఎగువప్రాంత జనగామ జిల్లాలో మొక్కల సంరక్షణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పెద్దఎత్తున నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గతేడాది నాటిన మొక్కలు ఎండిపోకుండా కాపాడాలనిఅన్నారు. స్థానిక అధికారులు వాటి రక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. మొక్కల సంరక్షణ కమిటీలు మండల, డివిజన్ స్థాయిలలో ఉంటాయన్నారు. జాతీయ రహదారి వెంట నాటిన మొక్కల సంరక్షణకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కమిటీలు వేయనున్నామని తెలిపారు. జనగామ జిల్లాలో తెలంగాణకు హరితహారం పథకంలో భాగంగా ఈఏడాది పెద్దఎత్తున మొక్కలు నాటాలని, గతంలో నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకునే దిశగా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తగిన సూచనలు చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నర్సరీల్లో మొక్కల పెంపకానికి అటవీశాఖ, డీఆర్‌డీఏ నర్సరీల్లో మొక్కల వివరాలపై సమీక్షించారు. జిల్లాలో మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రదేశాలను సకాలంలో గుర్తించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు జిల్లాలో అమలవుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో నిర్దేశించిన గడువులోగా ఇళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

## ఇంఫాల్‌లో మళ్లీ ఘర్షణలు
## పరస్పరం రాళ్లు రువ్వుకున్న ఇరువర్గాలు



**ఇంఫాల్, మార్చి19( వెలుతురు):**

మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చురాచంద్‌పూర్ జిల్లాలో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. కాల్పులకు దిగాయి. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో పాటు- గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురికి తీవ్రగాయాలైనట్లు- సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లాలో మంగళవారం రాత్రి జోమి కౌన్సిల్ మరియు హ్మార్ ఇన్పురు తెగల మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్నిగంటల తర్వాత .. ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. జోమి సంస్థకు చెందిన జెండాను కొందరు దుండగులు కూల్చివేసేందుకు యత్నించారు. ఆగ్రహించిన జోమి వర్గం హ్మార్ వర్గంపై కర్రలతో దాడికి దిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొంతమంది వ్యక్తులు ప్రత్యర్థులపై కాల్పులు జరపడంతో పాటు- ఆస్తులను కూడా ధ్వంసం చేశాయని సీనియర్ అధికారి తెలిపారు. ఇరు వర్గాలను నియంత్రించేందుకు భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయని అన్నారు. అయితే ఎవరు ఎవరిపై కాల్పులు జరిపారో స్పష్టంగా తెలియలేదని అన్నారు. జోమి స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చింది.

## కాంగ్రెస్ అసమర్ధతతో రైతులకు ఇబ్బందులు

- **రేవంత్ కళ్లు తెపిరిపించేందుకు ఎండిపోయిన వరితో వచ్చాం : కేటీఆర్**



**హైదరాబాద్, మార్చి19( వెలుతురు):**

సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణ నదిలో నీళ్ళు సక్రమంగా వాడుకోలేక పంటలు ఎండబెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం, రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో నిరసన తెలుపుతున్నామన్నారు. సకాలంలో వర్షాలు పడ్డాయని.. కానీ ప్రాజెక్టుల్లో నీళ్లు నింపలేదని విమర్శించారు. మేడిగడ్డ ఎండబెట్టి సిగ్గులేకుండా ఇసుక అమ్మకాలు చేస్తోందని ఫైర్ అయ్యారు. 36 శాతం కృష్ణ జాలలు వాడుకోంది గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. కిందకి నీళు వదిలి చంద్రబాబు మీద ప్రేమతో ఇక్కడ పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. వరి చెళ్ళలో మేకలు గొర్రెలు మేస్తున్నాయన్నారు. దేవాదుల పంపులు ఆరు కోట్లు ఇస్తే నీళ్ళు వదిలే అవకాశం ఉండేదన్నారు. కానీ అందులో కమిషన్ రాదు కాబట్టి అవి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని వ్యాఖ్యలు చేశారు. కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. ఎక్కడెక్కడ లక్షల పంటలు ఎండిపోయాయో ఆ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు నింపలేని తెలివి తక్కువతనం, పాడైన బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలివి తక్కువతనంతో ప్రభుత్వం సిగ్గులేని చర్యలకు పాల్పడుతోందన్నారు. పంటలు ఎండిపోయిన ప్రాంతాల్లో తాము పర్యటిస్తామన్నారు. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# లయోలాకు అటానమస్ రద్దు...




**విజయవాడ, మార్చి19( వెలుతురు):**

విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను కృష్ణా యూనివర్శిటీ రద్దు చేసింది. కృష్ణా యూనివర్శిటీ నియమించిన కమిటీ విచారణలో పలు లోపాలను గుర్తించడంతో అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. లయోలా కాలేజీలో అకడమిక్, ఎగ్జామినేషన్స్, ఫైనాన్షియల్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలపై కృష్ణా యూనివర్శిటీ కొద్ది నెలల క్రితం విచారణకు ఆదేశించింది. కమిటీ దర్యాప్తులో పలు ఉల్లంఘనలు గుర్తించారు. యూజీసీ నియమనిబంధనలు ఉల్లంఘించినట్టు తేలడంతో ఆంధ్రా లయోలా కాలేజీ స్వతంత్ర హోదాను రద్దు చేసి కృష్ణా యూనివర్శిటీ అనుబంధ కళాశాలగా పరిగణించనున్నట్టు పేర్కొన్నారు. ఆంధ్రా లయోలా కాలేజీకి సంబంధించిన అకడమిక్, అడ్మినిస్ట్రేషన్, కోర్సులు, ఫీజుల వివరాలు, పరీక్షలకు సంబంధించిన డాక్యుమెంట్స్, సర్టిఫికెట్స్‌లను పది రోజుల్లో యూనివర్శిటీకి అప్పగించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మిగిలిన అఫిలియేటెడ్ కాలేజీలతో పాటు విద్యార్థులకు పరీక్షలను నిర్వహించాలని రిజిస్ట్రార్ ఆదేశించారు. విజయవాడ ఆంధ్రా లయోలా కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేయడానికి యూజీసీ నియమ నిబంధనలు పాటించకపోవడం కారణంగా చెబుతున్నా అసలు కారణం మాత్రం కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించ పోవడంగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా లయోలా కాలేజీ ప్రాంగణంలోకి వాకర్లను అనుమతించాలంటూ స్థానికులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఇందుకు కాలేజీ యాజమాన్యం నిరాకరిస్తోంది. ఈ వివాదంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయిలో రాజీ కుదిర్చేందుకు ప్రయత్నాలు కూడా చేసింది. సమీపంలో ఉన్న ప్రభుత్వ కాలేజీల్లో కాకుండా ప్రైవేట్ కాలేజీ స్థలంలో వాకింగ్ కోసం పట్టుబడుతున్నారని లయోలా అభ్యంతరం తెలిపింది. నగరం మధ్యలో ఉన్న ఆంధ్రా లయోలా కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతి కోసం వాకర్ సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నాయి. సున్నితమైన ఈ వ్యవహారంలో ప్రభుత్వం నెల తరబడి ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. నగరం మధ్యలో ఉన్న ఈ కాలేజీ దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. 1950వ దశకంలో మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అవతరించే సమయంలో లయోలా కాలేజీకి అంకురార్పణ జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటైన ఈ విద్య సంస్థ ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. క్యాథలిక్ మైనార్టీ విద్యా సంస్థగా.. జెస్యూట్ మిషనరీల ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న లయోలా అనుబంధ సంస్థల్లో ఆంధ్రా లయోలా కాలేజీ ఒకటి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం మద్రాసు వెళ్లాల్సిన రోజుల్లో విజయవాడ కేంద్రంగా తెలుగు ప్రజల కోసం ఈ కాలేజీని ఏర్పాటు చేశారు. అప్పట్లో విద్య ప్రాధాన్యతను గుర్తించిన విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు, భూస్వాములు ఈ సంస్థకు భూములను సేకరించడానికి సహకరించారు. కాలేజీ నిర్మాణానికి దేశవిదేశాల నుంచి ఎంతోమంది దాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారు. ఒకప్పుడు విజయవాడ నగరానికి దూరంగా ఉన్న లయోలా కాలేజీ పట్టణీకరణ నేపథ్యంలో ప్రస్తుతం విజయవాడ నగరం మధ్యలోకి చేరింది. చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, సాంస్కృతిక కేంద్రాలు ఉన్నాయి. అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం కూడా ఉంది. కాలేజీ ఆవరణలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టళ్లు ఉన్నాయి. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు కూడా హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థినుల భద్రతా కోణంలో కూడా లయోలా వాకర్ల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తోంది. కాలేజీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు కొన్నేళ్లుగా కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేస్తున్నారు. మొదట్లో పదుల సంఖ్యలో ఉన్న వాకర్లు ఇప్పుడు వందల సంఖ్యకు చేరుకున్నారు. కోవిడ్ 19 ప్రబలిన తర్వాత కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేయడంపై కాలేజీ యాజమాన్యం ఆంక్షలు విధించింది. వాకింగ్‌కు అనుమతించకపోవడంతో వాకర్ అసోసియేషన్లు.. పోలీసులకు, ప్రభుత్వ శాఖలకు, స్థానిక రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేయడంతో కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతించాలని తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనట్టు లయోలా గతంలో ఆరోపించింది. ఈ క్రమంలో కాలేజీ యాజమాన్యం కళాశాల ప్రాంగణంలోకి ప్రైవేట్ వ్యక్తులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దీంతో వివాదం మొదలైంది. క్రమంగా ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. లయోలా కాలేజీ గ్రౌండ్స్‌లోకి వాకర్లను అనుమతించే విషయంలో వివాదం కొనసాగుతుండగానే కాలేజీ వ్యవహారాలపై యూనివర్శిటీకి ఫిర్యాదులు అందాయి. యూజీసీ అనుమతులు పునరుద్దరించక పోవడంతో పాటు పరీక్షల నిర్వహణ, నిధుల దుర్వినియోగం వంటి అభియోగాలపై కృష్ణా యూనివర్శిటీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలో కాలేజీ అటానమస్ హోదాను రద్దు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

# వైసీపీ నేతల మెడకు లిక్కర్ స్కాం




**కడప, మార్చి19( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. రాజకీయ ఎత్తుగడలతో పాటు ప్రత్యర్థులపై పై చేయి సాధించే క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరల్ని అమాంతం పెంచేసింది. సంపూర్ణ మద్య నిషేధంలో భాగమంటూ మద్యం విక్రయాలపై రకరకాల ప్రయోగాలు చేశారు. 2019 చివరిలో కొత్త లిక్కర్ పాలసీని వైసీపీ ప్రవేశపెట్టింది. మద్యం దుకాణాల స్థానంలో ప్రభుత్వమే మద్యం విక్రయించేలా వైన్ షాపుల్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా ఖజానాకు వచ్చే ఆదాయం భారీగా పెరిగింది. అదే సమయంలో మద్యం బ్రాండ్లపై తీవ్ర విమర్శలు వచ్చాయి. పొరుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఏపీలో మద్యం ధరల్ని పెంచేశారు. 2019 మే నెలకు ముందు ఉన్న ధరలతో పోలిస్తే రెండు, మూడు రెట్లు అధికంగా వసూలు చేశారు. ఆ తర్వాత పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం రవాణా అధికం కావడం, నాటుసారా వినియోగం పెరగడంతో విధిలేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాలతో సమానం చేశారు. ధరల్ని కొంత మేర తగ్గించిన మద్యం బ్రాండ్ల మతలబు మాత్రం ఐదేళ్ల పాటు సాగింది. జనం కోరుకునే బ్రాండ్లను కాకుండా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మే బ్రాండ్లను మాత్రమే కొనాల్సిన పరిస్థితి కల్పించారు. బ్రాండ్లతో సంబంధం లేకుండా రూ.150 నుంచి ధరల్ని ఖరారు చేసి మద్యాన్ని విక్రయించారు. దీంతో నాణ్యత లేని మద్యాన్ని కూడా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తుందనే అక్రోశం ప్రజల్లో పెరిగింది. ఊరు పేరు లేని బ్రాండ్లను ఊరురా విక్రయించడంలో ప్రభుత్వ పెద్దలు వ్యూహాత్మకంగా వ్యవహరించినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ఏపీ బేవరేజీస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డితో పాటు ప్రభుత్వ సలహాదారు రాజ్ కసిరెడ్డి కనుసన్నల్లో ఈ కొనుగోళ్ల తతంగం నడిచింది. మద్యం విక్రయాలను కేవలం నగదును మాత్రమే అనుమతించడం ద్వారా ఎప్పటికప్పుడు ముడుపులు నేరుగా ప్రభుత్వ పెద్దలకు చేరి ఉంటాయని కూటమి ప్రభుత్వం అనుమానిస్తోంది. ఏపీబేవరేజీస్ కార్పొరేషన్ ఉద్యోగులను విచారించడంతో లిక్కర్ ఇండెంట్ల గుట్టు మాత్రం వీడింది. ఏ రోజు ఏ దుకాణానికి ఏ బ్రాండ్లు వెళ్లాలో కూడా ప్రభుత్వంలో కీలక వ్యక్తులే నిర్ణయించే వారు. మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో రూ.3వేల కోట్ల రుపాయల అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ ముడుపులన్నీ చివరిగా ఓ చోటకు చేరినట్టు సాక్ష్యాధారాలు లభించాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సన్నిహితుడు, ఎంపీ మిథున్ రెడ్డి వరకు చేరాయి. వైసీపీలో కీలకంగా ఉన్న నాయకుల్లో మిథున్ రెడ్డి కూడా ఒకరు. మరోవైపు మద్యం కొనుగోళ్లు, అక్రమాల వ్యవహారంలో వైసీపీ అగ్రనేతలపై కూడా చర్యలు ఉంటాయని విస్తృత ప్రచారం జరుగుతోంది. మద్యం ప్రయోజనాలన్ని అంతిమంగా ఒకే చోటుకు చేరాయని దర్యాప్తు వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల కాకినాడ సీ పోర్టు వ్యవహా?రంలో సీఐడీ విచారణకు హాజరైన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా లిక్కర్ సిండికేట్ల అంశాన్ని ప్రస్తావించారు. ఈ కేసుల్లో సాయిరెడ్డి అప్రూవర్‌గా మారుతారనే ప్రచారం కూడా జరుగుతోంది. సాయిరెడ్డి గుట్టు విప్పితే వైసీపీ పెద్దలు చిక్కుల్లో పెడతారని ప్రచారం ఉంది. ఆంధ్రప్రదేశ్ మద్యం కొనుగోళ్లలో అక్రమాలపై సిట్ దర్యాప్తు నేపథ్యంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టను ఆశ్రయించారు. గత ఏడాది సెప్టెంబరు 23న సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిలు ఇవ్వాలని వైకాపా ఎంపీ మిథున్ రెడ్డి.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసులో మధ్యంతర ముందస్తు బెయిలు ఇవ్వాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సమర్పించారు. మద్యం కుంభకోణం కేసులో తనను చేర్చినట్లు ఇటీవల మీడియా కథనాలు వచ్చా యని ప్రస్తావించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రత్యే కాధికారిగా పనిచేసిన సత్యప్రసాద్ మెజిస్ట్రేట్ ముందు ఇచ్చిన వాంగ్మూలాన్ని సైతం మీడియా ప్రచురించిందని మిథున్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం కంపెనీలకు నష్టం, కొన్నింటికి అనుచిత లబ్ధి కలిగేలా లావాదేవీలను తానే పర్య వేక్షించినట్లు అందులో ఆరోపించారని, ఇవి నిరాధారమై నవని తెలిపారు. సంబంధిత కోర్టులో మెమో దాఖలు చేసి నిందితులను అరెస్టు చేసేందుకు సీఐడీ చర్యలు తీసుకుంటోందని, ఈ మెమో కోసం తాను విఫల యత్నం చేశాన, తనను ఎప్పుడైనా అరెస్టు చేసే అవకాశముందన్నారు. ప్రత్యేకాధికారి, వాంగ్మూలంలోని అంశాలు వాస్తవమనుకున్నా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న సెక్షన్లు తనకు వర్తించబోవని తెలి పారు. ఏప్రిల్ వరకు బడ్జెట్ సమావేశాలు ఉన్నం దున సభకు తాను హాజరుకావాల్సి ఉందని తెలి పారు. తన కస్టోడియల్ విచారణ అవసరం లేదని దర్యాప్తునకు సహకరిస్తానని, మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## లోకేశ్ కు పార్టీలో భారీ ఇమేజ్

**విజయవాడ, మార్చి19( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఇప్పుడు క్యాడర్ కు ఆశాజనకంగా ఉన్నారు. లోకేశ్ తోనే సాధ్యమవతుందని క్యాడర్ బలంగా నమ్ముతుంది. చంద్రబాబు నాయుడు చట్టాలు, చట్టుబండలంటూ కాలయాపన చేస్తారని, లోకేశ్ మాత్రం గత వైసీపీ ప్రభుత్వంలో తమపై జరిగిన కక్ష సాధింపు చర్యలకు దిగిన దానికి ప్రతీకారం తీర్చుకోవాలంటే నారా లోకేశ్ వల్లనే సాధ్యమవుతుందని గట్టిగా విశ్వసిస్తున్నారు. లోకేశ్ ఏడాదిన్నర పాటు యువగళం పాదయాత్ర జరిపినప్పుడు కూడా క్యాడర్ కు దగ్గరయ్యారని, వారి మనోభావాలను తెలుసుకుని వీలయినంత త్వరగానే క్యాడర్ ను తృప్తి పర్చేందుకు ప్రయత్నిస్తారని చెబుతున్నారు. టీడీపీ సోషల్ మీడియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మే నెలలో కడపలో జరగనున్న మహానాడులో లోకేశ్ కు కీలక బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ కూడా వినిపిస్తుంది. రాజధాని పనులను గత ప్రభుత్వ హయాంలో... గత ప్రభుత్వ హయాంలో అనేక మంది కార్యకర్తలు ఇబ్బందులు పడ్డారు. ఊళ్లను వదిలి పారిపోయారు. అక్రమ కేసుల్లో ఇరుక్కున్నారు. జైళ్లకు వెళ్లి వచ్చారు. యువగళం పాదయాత్రలోనూ, తర్వాత ప్రతి ఎన్నికల ప్రచార సభలోనూ లోకేశ్ బదులుకు బదులు తీర్చుకుంటానని హెచ్చరించారు. వడ్డీతో సహా చెల్లిస్తామని వార్నింగ్ ఇచ్చారు. రెడ్ బుక్ తయారవతుందని, అందులో జాబితా ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేస్తూ క్యాడర్ ను పోలింగ్ కేంద్రాల వైపునకు వేగంగా నడపగలిగారు. లోకేశ్ వల్ల సాధ్యమవుతుందని క్యాడర్ కూడా నమ్మింది. చంద్రబాబు ఊరుకున్నప్పటికీ లోకేశ్ ఊరుకోరని, తమను వేధించేవారిని వరసగా జైలుకు పంపేందుకు నారా లోకేశ్ వెనుకాడరని



క్యాడర్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. చంద్రబాబు నాయుడు ఒకింత ఆలోచన చేస్తారు. రాజకీయంగానే కాకుండా ఆయన ప్రతీకారం వంటి వాటికంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికే ఎక్కువ మొగ్గు చూపుతారు. చంద్రబాబు నాయుడును కూడా గత ప్రభుత్వం వదల్లేదని, అలాంటి వారిని కూటమి ప్రభుత్వం వచ్చి పది నెలలవుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని క్యాడర్ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఒకరకంగా చంద్రబాబుకు యాంటీగా పోస్టులు పెడుతున్నారు. అదే లోకేశ్ విషయానికి వచ్చే సరికి లోకేశ్ ఖచ్చితంగా తమకు న్యాయం చేస్తారంటూ నమ్ముతున్నారు. అందుకే క్యాడర్ లో రోజురోజుకూ లోకేశ్ కు ఇమేజ్ మరింత పెరుగుతుంది. చంద్రబాబుకు కూడా కావల్సింది అదే కావడంతో టీడీపీ క్యాడర్ లో మరింత ఉత్సాహం కనపడుతుంది.

cinema

# స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్ తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పుడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం. తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో నటనతో పాటు గ్లామర్ పరంగాను ఆకట్టుకుంది. డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నిధి అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయినా కూడా నిధికి అంతగా ఆఫర్స్ రాలేదు. మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరో అశోక్ గల్లా నటించిన హీరో అనే సినిమా చేసింది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది. అయితే నిధి అగర్వాల్ తమిళ్ హీరో శింబుతో ప్రేమలో పడిందని ఆమధ్య వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అప్పట్లో నిధి ఆ రూమర్స్ ను కొట్టిపారేసింది. ఇప్పుడు మరోసారి నిధి శింబు ప్రేమాయణం గురించి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే టి నగర్‌లోని శింబు ఇంటికి మకాం మార్చినట్టు సమాచారం. ప్రస్తుతం ఇరు కుటుంబాలను ఒప్పించే పనిలో ఉన్నారట. త్వరలోనే వీరి పెళ్ళికి గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. శింబు గతంలో ఇద్దరు ముగ్గురు హీరోయిన్స్ తో లవ్ ఎఫర్స్ నడిపిన విషయం తెలిసిందే.. అయితే శింబుని పెళ్లి చేసుకుంటే కెరీర్ క్లోజ్ అవుతుందని కొందరు ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి

మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.



## ఆ సినిమా ఇంకా బలంగా ఉంటే చేస్తా : షాలినీ పాండే

'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.



## శ్రీవారిని దర్శించుకున్న ప్రభుదేవ



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్, దర్శకుడు ప్రభుదేవా దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ప్రభుదేవాకు టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో శేష వస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. ఆలయం వెలుపల ప్రభు దేవాను చూసేందుకు భక్తులు ఉత్సాహం చూపించారు. ఫొటోలు, సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

## శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మోహన్‌లాల్

భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామిని మలయాళ స్టార్ నటుడు మోహన్ లాల్ దర్శించుకున్నాడు. మాల ధరించిన లల్లెట్టన్ ఇరుముడి కట్టుకుని కాలినడకలో అయ్యప్ప దర్శనంకి వచ్చాడు. ఆలయంకి చేరుకున్న మోహన్‌లాల్ 18 మెట్లు ఎక్కి ఆ మణికంఠుడిని దర్శించుకున్నాడు. ఇక మోహన్ లాల్ రాకతో ఆలయ అధికారులు అతడికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మోహన్ లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. మలయాళంలో 2019లో విడుదలై సూపర్ హిట్ అందుకున్న సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా హిట్టు అవ్వాలని కోరుకుంటూ మెహన్ లాల్ అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు తెలుస్తుంది.



## ఆ హీరోను దత్తత తీసుకున్న ఏఎన్నార్?



టాలీవుడ్ ఇండస్ట్రీలో అక్కినేని ఫ్యామిలీకి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. టాలీవుడ్ ఇండస్ట్రీని చెన్నై నుండి హైదరాబాద్‌కి తీసుకురావడానికి ఏఎన్ఆర్ పాత్ర ఎంతో ఉంది. టాలీవుడ్‌కి ఎన్టీఆర్, ఏఎన్ఆర్ రెండు కళ్లుగా చెప్పవచ్చు. అయితే అక్కినేని నాగేశ్వరరావు ఫ్యామిలీకి సంబంధించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తుంటాయి. అక్కినేని నాగేశ్వరరావుకు నాగార్జున కాకుండా ఇంకో కొడుకు, ముగ్గురు కూతుళ్లు ఉన్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని నాగేశ్వరావు మరో హీరోని దత్తత తీసుకున్న విషయాన్ని శ్రీదేవి డ్రామా కంపెనీలో ఓ హీరో ప్రకటించాడు. ఇంతకు ఆ హీరో ఎవరు అనే కదా మీ డౌట్. అతను మరవరో కాదు అక్కినేని నాగేశ్వరరావు మనవడు, హీరో సుమంత్. అక్కినేని నాగేశ్వరరావు పెద్ద కూతురు సత్యవతి %-% యార్లగడ్డ సురేంద్రల కొడుకు సుమంత్ యార్లగడ్డ కాగా, సుమంత్ ని అక్కినేని నాగేశ్వరరావు దత్తత తీసుకున్న విషయాన్ని సుమంత్.. శ్రీదేవి డ్రామా కంపెనీ షోలో రివీల్ చేసి అందరికి పెద్ద షాక్ ఇచ్చాడు. తాజా ఎపిసోడ్‌కి సుమంత్ గెస్ట్ గా వచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రోమో రిలీజ్ కాగా, ఈ షోలో ఫాదర్స్ గురించి ప్రస్తావన రాగా సుమంత్ మాట్లాడుతూ.. నాకు ఇద్దరు ఫాదర్స్ ఉన్నారు. నా బర్త్ ఫాదర్ సురేంద్ర కాగా, మా తాత గారు అక్కినేని నాగేశ్వర రావు గారు నన్ను దత్తత తీసుకున్నారు అని అన్నారు. ప్రాక్టికల్ గా అయితే ఆయనే నా ఫాదర్ అని తెలిపారు. ఇప్పుడు ఈ విషయం తెలియడంతో అందరు ఆశ్చర్యపోతున్నారు. కొడుకులు, కూతుళ్లు ఉన్నా సుమంత్ ని నాగేశ్వరరావు దత్తత తీసుకోవడం గొప్ప విషయం అంటూ కొందరు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అసలు ఈ విషయంపై పూర్తి క్లారిటీ రావాలంటే ఫుల్ ఎపిసోడ్ ప్రసారం అయ్యే వరకు వేచి చూడాల్సిందే. కాగా, అక్కినేని హీరో సుమంత్.. టాలీవుడ్ సినీ పరిశ్రమలో పలు చిత్రాలు చేసి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. హీరోగా ఒకప్పుడు స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకొని, ఆ తర్వాత వరుస ఫ్లాప్ లు.. ఎదురవడంతో క్యారెక్టర్ ఆర్టిస్టు పాత్రలు.. చేస్తూ కెరియర్ ను ముందుకు తీసుకెళుతున్నారు. సుమంత్ ప్రేమకథ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇవ్వగా ఆ తర్వాత యువకుడు, సత్యం, గౌరీ, గోదావరి, మధుమాసం, గోల్కొండ హై స్కూల్, మళ్ళీ రావా.. వంటి సూపర్ హిట్ చిత్రాలు కూడా చేశాడు.

# సునీతా విలియమ్స్‌కు ఎపి అసెంబ్లీ అభినందనలు




**అమరావతి, మార్చి19( వెలుతురు):**
9 నెలల పాటు– అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుని భూమ్మీదకు చేరుకున్న భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ అభినందనలు తెలిపింది. వీరిద్దరూ భూమిపైకి సురక్షితంగా తిరిగి రావడం శుభపరిణామమని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. వ్యోమగాముల జీవితం మానవాళికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అంతరిక్ష రంగంలో సునీత ప్రదర్శించిన ధైర్య సాహసాలు, ఆమె పరిశోధనలు ప్రశంసనీయమన్నారు. భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ బృందం సురక్షితంగా భూమ్మీదకు చేరుకోవడంపై ప్రపంచవ్యాప్తంగా సంతోషం వెల్లివిరుస్తోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ కూడా సునీత విలియమ్స్ బృందానికి అభినందనలు తెలిపింది. సునీత విలియమ్స్ ఈరోజు భూమి పైకి సురక్షితంగా తిరిగి రావటం శుభపరిణామని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు.దసునీతకు ఇది మూడో అంతరిక్ష యాత్ర. వివిధ కారణాల రీత్య ఈసారి ఆమె ఏకంగా 286 రోజులు అంతరిక్షంలో ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో, ఆమె మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపిన ఘనత సాధించారు. ఇది యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని ఏపీ శాసన సభ స్పీకర్ వ్యాఖ్యానించారు. శాస్త్రీయ పరిశోధనలపై సునీతకు ఉన్న ఆసక్తి, పట్టుదల, క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు వెనకాడని ఆమె ధైర్య సాహసాలు ప్రశంసనీయమని వ్యాఖ్యానించారు. మానవాళి నిరంతర ప్రగతికి ఇలాంటి ప్రయాణాలు కీలకమని అన్నారు.

## సునీతా విలియమ్స్ క్షేమంగా రాక

- ఆనంద్ మహీంద్రా హర్షం
- జ్ఞాసకాలు గుర్తు చేసుకున్న పారిశ్రామిక దిగ్గజం



**ముంబై, మార్చి19( వెలుతురు):**
అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 9 నెలలు చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ సురక్షితంగా భూమికి తిరిగి రావడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా హర్షం వ్యక్తంచేస్తూ, ఆమెకు స్వాగతం పలికారు. ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయినా కూడా సునీత ఇన్ని రోజులు ఎంతో ధైర్యంగా ఉన్నారని.. తిరిగి భూమికి చేరుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం ఆమెతో జరిగిన ఓ సరదా సంఘటనను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. రెండేళ్ల క్రితం వాషింగ్టన్‌లో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, థర్డ్ఐటెక్ సహ–వ్యవస్థాపకురాలు బ్రిందా కపూర్ లతో పాటు– భారత సంతతి అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ ను తాను కలిసినట్లు– పేర్కొంటూ అప్పటి పోస్ట్‌ను షేర్ చేశారు. అందులో 'టె–క్నాలజీ సంస్థల సమావేశం ముగిసిన తర్వాత లంచ్ మీటింగ్‌కు మాకోసం ఏర్పాటు–చేసిన బస్‌ను ముకేశ్ అంబానీ, బ్రిందా కపూర్, నేను మిస్ అయ్యాం. దీంతో ఉబర్ క్యాబ్‌లో వెళ్దామని.. కారు కోసం వేచి చూస్తున్న సమయంలో సునీతా విలియమ్స్ కనిపించారు. ఆమెతో సెల్ఫీ తీసుకొని.. ఉబర్‌కు బదులుగా స్పేస్ షటిల్‌లో మమ్మల్ని తీసుకెళ్లగలరా? అని అడిగాం. ఇలాంటి క్షణాన్నే వాషింగ్టన్ మూమెంట్ అని పిలుస్తారేమో' అని ఆయన రాసుకొచ్చారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్న సునీత (÷ూషషశ ÷జ్ట÷శెప), బుచ్ విల్మోర్ స్పేస్ క్యాప్సూల్‌లో తలెత్తిన లీకేజీ సమస్య వల్ల తొమ్మిది నెలల పాటు– రోదసిలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్'లో వీరితోపాటు– మరో ఇద్దరు వ్యోమగాములు బుధవారం తెల్లవారుజామున సురక్షితంగా ఎ÷–లోరిడా సముద్ర జలాల్లో దిగారు. వారు క్షేమంగా భూమిని చేరుకోవడంతో ప్రపంచ దేశాలు ఆనందం వ్యక్తంచేశాయి.

## బిజెపి బలోపేతానికి కృషి చేస్తా

**నిజామాబాద్, మార్చి19( వెలుతురు):**
రాష్ట్రంలో బీజేపీకి కొత్త బలం చేకూరుతోందని,పార్టీని జిల్లాలో విస్తరిస్తామని భారతీయ జనతా యువమోర్చా నేత న్యాలం రాజు అన్నారు. తెలంగాణలో బీజేపీ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమవుతోందన్నారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విముఖత చూపుతున్నారని, రాబోయే రోజుల్లో నేతలు ఆ పార్టీకి రాంరాం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో తీవ్ర నిరాశ ఏర్పడిందన్నారు. బీజేపీకి ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. క్రమశిక్షణతో కూడిన పార్టీగా బీజేపీకి గుర్తింపు ఉందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల పార్టీగా బీజేపీ ప్రజల మనసుల్లోకి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రజల ఆదరణ పెరిగిందని అన్నారు. దేశంలో దళిత సామాజిక వర్గాలకు బీజేపీ పెద్దపీట వేస్తోందని తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానకి కృషి చేస్తానని తెలిపారు.



# హంద్రీనీవాపై వైకాపా సభ్యుల ఆందోళన

- అవాస్తవాలతో సభను తప్పదోవ పట్టించేయత్నం
- వైకాపా సభ్యుల తీరుపై పయ్యావులు ఆగ్రహం
- జూన్‌కల్లా రెట్టింపు ప్రవహించేలా చర్యలు
- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం



**అమరావతి, మార్చి19( వెలుతురు):**
హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు, ప్రవాహం పెంచడంపై శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేయడాన్ని ఆపాలని వైసీపీ సభ్యుడు శివరామిరెడ్డి కోరారు. లైనింగ్ చేస్తే భూగర్భజలాలు పెరగవని, ప్రవాహం పెంచే అవకాశం ఉందన్న సభ్యుడు తెలిపారు. హంద్రీనీవా ప్రవాహాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని శివరామిరెడ్డి కోరారు. అయితే హంద్రీనీవాపై వైసీపీ సభ్యులు అవాస్తవాలు చెప్పి సభను తప్పుదో పట్టిస్తున్నారన్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ ఫైర్ అయ్యారు. హంద్రీనీవా ఎన్టీఆర్ కృషి ఫలితమని, ఒక రోజైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అన్నారు. కావాలనే సభలో లేనిపోని సమస్యలు తీసుకుని వచ్చి వాకౌట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇక... వైసీపీ సభ్యుల ఆరోపణలకు జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు ధీటుగా సమాధానం చెప్పారు. హంద్రీనీవా ద్వారా 2025 జూన్ కల్లా రెట్టింపు జలాలు ప్రవహించేలా సీఎం చర్యలు తీసుకున్నారన్నారు. హంద్రీనీవా ప్రవాహాన్ని 2200 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కులకు పెంచాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. ఏ ప్రాజెక్టుకూ కేటాయించని రీతిలో బడ్జెట్‌లో రూ.3240 కోట్లు– హంద్రీనీవాకు కూటమి ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. ప్రవాహం పెంచి కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని పలు ప్రాంతాలకు నీటిని అదనంగా తరలిస్తామన్నారు. హంద్రీనీవా కాలువ 216 నుంచి 400 కిలోమీటర్ల వరకు 195 చెరువులు అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటి ప్రవాహాన్ని తెచ్చిన తర్వాత రాయలసీమకు మరిన్ని నీళ్లు అందిస్తామన్నారు. భవిష్యత్తులో హంద్రీనీవా ద్వారా నీటి ప్రవాహాన్నిదశలవారీగా గణనీయంగా పెంచాలని సీఎం నిర్ణయించారని చెప్పారు. హంద్రీనీవా కాలువ లైనింగ్ వద్దని చెబుతోన్న వైసీపీ సభ్యులు... గతంలో జగన్ ఆదేశాలిచ్చినపుడు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో ఒక్క క్యూసెక్కు ప్రవాహాన్నీ ఎందుకు పెంచలేదని మంత్రి నిలదీశారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా పనులను రూపాయి కూడా ఎందుకు ఖర్చు చేయాలని అడిగారు. ప్రవాహం పెంచేందుకు చంద్రబాబు మల్యాల వద్ద మోటార్లు పెడితే జగన్ హయాంలో ఎందుకు వినియోగించుకోలేదంటూ ఫైర్ అయ్యారు. ఓ వైసీపీ నేత కుప్పం నుంచి చిత్తూరుకు పైపుల ద్వారా నీరు తీసుకువెళ్తుంటే ఎందుకు అభ్యంతరం చెప్పలేదని అడిగారు. హంద్రీనీవా కెనాల్‌ను లైనింగ్ చేస్తే .. రాయలసీమ సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంటు–ందని తెలిపారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# వైకాపాకు మరో షాక్

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

- రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత
- పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన



**అమరావతి, మార్చి19( వెలుతురు):**
వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం (ు) గూటికి వెళ్లనున్నట్లు– తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు– తెలిపారు. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి ఛైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు– వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు– తెలుస్తోంది. శాసన మండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా ఛైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు– చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. ఛైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను ఛైర్మన్ ఆమోదించలేదు. దీనిపై స్పందించిన ఛైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

# నాగ్ పూర్ హింస వెనుక కుట్ర



**ముంబై, మార్చి19( వెలుతురు):**
మహారాష్ట్రలో ఔరంగాజేబు సమాధి వివాదం చినికి చినికి గాలివానగా మారింది. నాగ్‌పూర్‌లో ఇది అల్లర్లకు దారితీసింది. సోమవారం రాత్రి చెలరేగిన అల్లర్లలో 33 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కీలక ప్రకటన చేశారు. అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్నారు. అల్లర్లలో ప్రమేయమున్న 50 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అత్యంత ప్రశాంతమైన నగరంగా పేరుంది. 1993 నుండి ఇక్కడ మతపరమైన అల్లర్లు జరగలేదు. నేడు అది హింసాకాండలో మండుతోంది. నాగ్‌పూర్ పోలీసులు ఈ సంఘటనను బాగా ప్లాన్ చేసిన కుట్రగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నప్పటికీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ఈ వాస్తవాన్ని అంగీకరించి, దానికి సంబంధించిన ఆధారాలను కూడా అందించారు. ఈ సంఘటనకు అల్లర్లు ఇప్పటికే సన్నాహాలు చేశాయని ఆయన అన్నారు.ఛావా సినిమా తరువాత ఔరంగాజేబు అకృత్యాలు ప్రజలకు తెలిశాయని, శంభాజీ వీరత్వంపై జనం ప్రశంసలు కురిపిస్తున్నారని ఫడ్నవీస్ అన్నారు. ఇది తట్టుకోలేక కొన్ని అరాచక శక్తులు హింసను రెచ్చగొట్టాయన్నారు. 11 పోలీసు స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ కొనసాగుతున్నట్టు వెల్లడించారు. అల్లర్లలో ముగ్గురు డీసీపీలకు కూడా గాయాలైనట్టు తెలిపారు. అల్లర్లలో గాయపడ్డ డీసీపీతో ఫోన్లో వీడియోకాల్ మాట్లాడారు ఫడ్నవీస్. కాగా, ప్రజలు సంయమనం పాటించాలని సీఎం ఫడ్నవీస్ పిలుపునిచ్చారు. శాంతిని నెలకొల్పాలన్న ఆయన, మహారాష్ట్ర అభివృద్ధికి మారుపేరు అని, ఎన్నో పెట్టుబడులు ఇక్కడికి వస్తున్నాయి. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సీఎం అన్నారు.అయితే నాగ్‌పూర్ హింసపై విపక్షాలు మహాయుతి సర్కార్‌ను నిలదీశాయి. సీఎం ఫడ్నవీస్ మహారాష్ట్రను మణిపూర్‌లా మార్చేశారని శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఆదిత్యా ఠాక్రే ఆరోపించారు. హోంశాఖ కూడా ఫడ్నవీస్ దగ్గరే ఉందని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఫడ్నవీస్ రాజీనామా చేయాలని ఉద్ధవ్ ఠాక్రే డిమాండ్ చేశారు. సీఎం సొంత నియోజకవర్గంలో హింస రాష్టంలో శాంతి భద్రతల పరిస్థితికి అద్ధం పడుతోందన్నారు సంజయ్ రౌత్. ఔరంగజేబు సమాధి చుట్టూ మహారాష్ట్రలో రాజకీయ, మతపరమైన వివాదాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. నాగ్‌పూర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా హైటెన్షన్ వాతావరణం ఉంది.ఇదిలావుంటే, నాగ్‌పూర్ హింసను ప్రత్యక్షంగా చూసిన వారు మాట్లాడుతూ, అల్లర్లు పూర్తిగా సిద్ధమై వీధుల్లోకి ప్రవేశించి ఇళ్ళు, భవనాలు, దుకాణాలు, వాహనాలను రాళ్లతో రువ్వడం ద్వారా ధ్వంసం చేశాయని చెప్పారు. అది చాలా భయంకరమైన దృశ్యమని, ప్రజలు ఇప్పటికీ భయం నీడలోనే జీవిస్తున్నారని చెప్పారు. ఈ సంఘటన గురించి పెద్ద ప్రశ్న ఏమిటంటే 1993 తర్వాత ఇక్కడ అల్లర్లు జరగలేదు, మరి ఇంత పెద్ద గొడవ అకస్మాత్తుగా ఎలా జరిగింది? పరిస్థితి ఎలా తయారైందంటే, ఇప్పటికీ 11 చోట్ల కర్ఫ్యూ ఉంది. మహల్, హంసపురి ప్రాంతాలు ఉద్రిక్తంగా మారిపోయాయి.పోలీసుల సమాచారం ప్రకారం సోషల్ మీడియాలో ఒక పుకారు వ్యాపించింది. దీని తరువాత, వందలాది మంది అల్లరిమూకలు కొద్దిసేపటిలోనే అక్కడికి చేరుకున్నారు. ఈ అల్లరిమూకలు రాళ్ళు, కర్రలు, రాడ్లు, కత్తులు, ఈటెలు, హాకీ కర్రలతో వచ్చారు. ఈ అల్లర్లలో కొందరు కాలినడకన వచ్చారు. మరికొందరు నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు, స్కూటర్లపై వచ్చారు. పరిస్థితిని చూస్తుంటే ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు కర్ఫ్యూ విధించారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా దానిని సడలించలేకపోయారు. పుకార్లు వ్యాప్తి చేసేవారిని, అల్లర్లమూకలను గుర్తించడానికి పోలీసులు ఎలక్ట్రానిక్ నిఘాను ఉపయోగిస్తున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com